తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 21 అక్టోబర్ 2024 | పేజీలు : 20

## పొంచి ఉన్న తుఫాను ముప్పు



హైదరాబాద్

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్త నం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ–వాయువ్య - మిగతా2లో

# దశ దిశ తిరగబోతుందా?



- వచ్చే సారి సీఎం కేసీఆర్?
- రాసి పెట్టుకోండి,
- 2028లో తెలంగాణ ముఖ్యమంత్రి ఆయనే.. ప్రముఖ జ్యోతిష్యుడు
- త్వరలో శుభ గడియలు ప్రారంభం కానున్నాయట
- కేసీఆర్‌కు ప్రస్తుతం రాహు కాలం కొనసాగుతోందంట
- త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుంది..
- పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం కలగనుందని ప్రముఖ జ్యోతిష్యుడు వెల్లడి

హైదరాబాద్

పదేళ్ల అధికారానికి దూరమై, లోక్ సభ ఎన్నికల్లో సున్నా స్థానాలకు పరిమితమై, పార్టీ నుంచి జారిపోతున్న నేతలను కాపాడుకోలేక, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేక సతమతమవుతోంది ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలుచుకున్న బీఆర్ఎస్ ఆ తరువాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికలయ్యాక మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బాత్‌రూంలో జారి పడటం, ఆయన తుంటి ఎముక విరిగి 3 నెలలకుపైగా విశ్రాంతి - మిగతా2లో



# గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందే



- మీరెక్కడున్నా హైదరాబాద్‌ను, తెలంగాణను ప్రమోట్ చేయండ
- గచ్చిబౌలి ఐఎస్ బీలో నాయకత్వ సదస్సు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి
- జీవితంలో రిస్క్ లేనిదే - మంచి విజయాలు సాధించలేం
- మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి
- సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి
- ఐఎస్‌బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు

హైదరాబాద్

త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంచి లీడర్ అవ్వాలంటే త్యాగం చేసే గుణం, ధైర్యంతో ముందుకెళ్లే తత్వం ఉండాలని తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నాయకత్వ శిఖరాగ్ర సదస్సు – 2024లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఐఎస్‌బీలోని విద్యార్థులు నాయకత్వ లక్షణాలు మెరుగుపరుచుకునేందుకు ఏడాదికోసారి ప్రముఖులు, వక్తలతో యాజమాన్యం సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలతో - మిగతా2లో



## మరోసారి రోడ్డెక్కిన గ్రూప్-1 బాధితులు

- అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత..
- ఆందోళన చేసేందుకు రోడ్డుపైకి వచ్చిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు
- మీడియాతో మాట్లాడేందుకు విద్యార్థులు ప్రయత్నించగా.. ప్రెస్‌మీట్‌కు అనుమతి లేదంటూ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు
- విద్యార్థులపై పోలీసుల జులుం నశించాలంటూ గ్రూప్–1 బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు
- గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది

## పొంచి ఉన్న తుఫాను ముప్పు..

-మొదటిపేజీ తరువాయి

దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.

## పవన్ కల్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ జనసేన నేతలు

**సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జనసేన నేతల మీడియా సమావేశం**

**మీడియాతో మాట్లాడిన నేమూరు శంకర్ గౌడ్, ఆర్.రాజలింగం**

**పవన్ గురించి పలు అంశాల వివరణ**



తెలంగాణ జనసేన నేతలు నేడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. జనసేనాని పవన్ కల్యాణ్ కు యావత్ తెలంగాణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇన్చార్జి నేమూరు శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆర్.రాజలింగం మాట్లాడారు. పవన్ కల్యాణ్ ఎప్పుడు మాట్లాడినా తెలంగాణ తనకు పునర్జన్మనిచ్చిందని చెబుతుంటారని గుర్తుచేశారు. ఏ కార్యక్రమం చేపట్టినా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేయడం పవన్ కు సెంటిమెంట్ గా మారిందని వివరించారు. ఏపీ ఎన్నికలకు ముందు వారాహి వాహనానికి సైతం కొండగట్టు హనుమాన్ దేవాలయం వద్దనే పూజలు నిర్వహించడం అందుకు నిదర్శనం అని వారు వెల్లడించారు. కొండగట్టు అంజన్న ఆలయం వద్ద భక్తుల వసతి సౌకర్యం కోసం 100 గదుల నిర్మాణం కోసం టీటీడీ నుంచి నిధులు కేటాయించడం పవన్ కృషి వల్లే సాధ్యపడిందని తెలంగాణ జనసేన నేతలు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జనసేన ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, ప్రధాన కార్యదర్శి శిరీష పొన్నూరు, ఉపాధ్యక్షురాలు నిహారిక, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడికొండ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి రోడ్డెక్కిన గ్రూప్-1 బాధితులు..

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రేపటి నుంచి నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనతో హైదరాబాద్ అశోక్‌నగర్‌లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళన చేసేందుకు రోడ్డుపైకి వచ్చిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మీడియాతో మాట్లాడేందుకు విద్యార్థులు ప్రయత్నించగా.. ప్రెస్‌మీట్‌కు అనుమతి లేదంటూ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సమయంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరసన చేసేందుకు వచ్చిన విద్యార్థులపై పోలీసుల జులుం నశించాలంటూ గ్రూప్-1 బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత కొద్దిరోజులుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ కొందరు అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. శనివారం కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాధితులతో కలిసి ఆందోళన చేయడం సంచలనం రేపింది. తాజాగా విద్యార్థులు ఇవాళ నిరసన తెలిపేందుకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు రేపటి నుంచి పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పూర్తి భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

**ఏర్పాట్లు పూర్తి..**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకూ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలను గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 31,382 మంది అభ్యర్థులు రాయనున్నారు. ఇప్పటికే 90శాతం మంది అభ్యర్థులు తుది పరీక్షల కోసం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. మొత్తం 563 పోస్టులకు గానూ 31,382మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు. తమ అధికారిక వెబ్‌సైట్ %ఫ్త్తుూం://ఒఒఫ్.ంజూంఎ.న్రశీఒ.అఆ%/ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్?పీఎస్సీ అభ్యర్థులకు సూచించింది. పరీక్షల నిర్వహణపై ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. రోజుకో హాల్ టికెట్‌తో అభ్యర్థులు రావొద్దని చెప్పింది. తొలి రోజు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లిన హాల్ టికెట్‌నే మిగిలిన రోజులూ తమ వెంట తీసుకురావాలని స్పష్టం చేసింది. అయితే హాల్ టికెట్లను ఇప్పటికీ 10శాతం మంది డౌన్ లోడ్ చేసుకోలేదు. వీరంతా నిరసనల్లో పాల్గొంటున్నారు. పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు గ్రూప్ - 1 పరీక్షలు రద్దు కాగా.. మూడోసారీ అదే పరిస్థితి ఎదురవుతుందనే ఆందోళనలో 90శాతం మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది.

**పటిష్ఠ బందోబస్తు**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీలకు ప్రత్యేక బృందాలు మోహరిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని

## దశ దిశ తిరగబోతుందా?

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. 39 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 10 మంది అధికార కాంగ్రెస్‌లోకి జంప్ కావడంతో శ్రేణులు మరింతగా డీలా పడ్డారు. సంవత్సర కాలంగా బీఆర్ఎస్ రాజకీయంగా, న్యాయపరంగా అనేక సమస్యలను ఎదుర్కుంటోంది. జీవితంలో కష్ట సుఖాలు రావడం సాధారణమే. అయితే ఇన్నాళ్లు రాజకీయంగా కష్టాలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు రానున్న రోజుల్లో మహర్దశ పట్టనుందని ప్రముఖ జ్యోతిష్యుడు ప్రశాంత్ కిని జాతకం చెప్పారు. ఆయనకు త్వరలో శుభ గడియలు ప్రారంభం కానున్నాయని అన్నారు. కేసీఆర్‌కు ప్రస్తుతం రాహు కాలం కొనసాగుతోందని.. త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుందని పేర్కొన్నారు. పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం కలగనుందని విశ్లేషించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఆయన చెప్పే జోతిష్యాలు ప్రాచుర్యం పొందాయి. ప్రశాంత్‌కు.. ఎక్స్‌లో 52 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది భవిష్యత్‌లో ఎలా ఉండబోతున్నదనే విషయాలను తన ఎక్స్ అకౌంట్లో పోస్ట్ చేశారు.

**పోస్ట్‌లో ఏముందంటే..**

"రాహు అంతరదశ ప్రారంభమైన సమయంలో కేసీఆర్ సీఎం పదవిని కోల్పోయారు. ఆయన జాతకం ప్రకారం.. రాహు నుంచి కుజుడు 12వ స్థానంలో ఉన్నాడు. 2024 సెప్టెంబర్ నుంచి గురు దశ ప్రారంభమైంది. అక్టోబర్ 2026లో రాజకీయంగా ఫెయిల్ అవుతారు. అయితే 2027 జనవరిలో ఆయన రాజకీయ భవిష్యత్ అనూహ్య మలుపులు తిరుగుతుంది. 2027 జనవరి నుంచి 2029 మే వరకు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కేసీఆర్ తన మార్క్‌ను ప్రదర్శిస్తారు. 2029లో అత్యంత శుభయోగం ఆయనకు పట్టబోతోంది. మరోసారి సీఎంగా కంబ్యాక్ ఇస్తారు ' అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

**గతంలో..**

ప్రశాంత్ కిని డిసెంబరు 14, 2023లో ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తి ప్రధాని హసీనా పదవీచ్యుతురాలు అవుతారని అందులో పేర్కొన్నారు. ఆమెను హత్య చేసే అవకాశం కూడా ఉందని చెప్పారు. 'షేక్ హసీనా 2024 మే నుంచి ఆగస్టు వరకూ అప్రమత్తంగా ఉండాలి. దేశంలో జులై, ఆగస్టులో సంక్షోభం తలెత్తే అవకాశం ఉంది. ఆమెపై హత్యాయత్నం కూడా జరగవచ్చు' అని పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన అంచనాలకు తగినట్లే ఆగస్టు నెలలో బంగ్లాలో రాజకీయ సంక్షోభం చోటుచేసుకుని.. షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భారత్‌ను ఆశ్రయించారు. ఇదే కాకుండా ఈ ఏడాది వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనను ప్రశాంత్ కిని ముందే అంచనా వేశారు. 'జులై మొదటి వారంలో రికార్డుస్థాయిలో కురిసే అత్యంత భారీ వర్షాలకు దేశ పశ్చిమ తీరంలోని ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. దక్షిణాదిలోని పలు కొండ ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్, కొండచరియలు విరిగిపడతాయి. ఈ ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం జరుగుతుంది' అని ఆయన ఎక్స్ అకౌంట్లో పోస్ట్ చేశారు. ఆయన చెప్పిన విధంగానే వయనాడ్‌లో ప్రకృతి విరుచుకుపడింది. వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలితీసుకుంది. తాజాగా కేసీఆర్ రాజకీయ ప్రయాణంపై కూడా ప్రశాంత్ పాజిటీవ్‌గా జోస్యం చెప్పడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఫుల్ ఖుషీలో ఉన్నాయి. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.

## గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందే

-మొదటిపేజీ తరువాయి



మమేకం అవ్వగలిగితే ఏదైనా సాధించవచ్చని చెప్పుకొచ్చారు. జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని అన్నారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతో మంది నాయకులు మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. తాను నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నానని గుర్తు చేశారు. ఐఎస్ బీ ఈ ఏడాది 'నవ్య భారతదేశంలో నాయకత్వం' అనే అంశాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "నా ఉద్దేశం ప్రకారం... నాయకులకు రెండు ప్రధాన లక్షణాలు ఉండాలి. అవి తెగువ, త్యాగం. గొప్ప గొప్ప కార్యాలు సాధించాలంటే తెగించి నిర్ణయాలు తీసుకోవాలి. ఐఎస్ బీ విద్యార్థులు అసాధారణ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎస్ బీ విద్యార్థులకు నేనిచ్చే పిలుపు ఏంటంటే... ప్రపంచంలో మీరెక్కడ ఉన్నా హైదరాబాద్ ను, తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా వ్యవహరించండి" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, ఐఎస్ బీ సదస్సు సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రాంగణంలో ఓ మొక్కను నాటారు. నాయకులు డబ్బు, వ్యక్తిగత జీవితం, సమయం ఇలా చాలానే త్యాగాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలని విద్యార్థులకు సూచించారు. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఐఎస్‌బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు అని చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలని కోరారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చవద్దన్నారు.

**కేవలం ఆ నగరాలతోనే పోటీ :** కేవలం న్యూయార్క్, పారిస్, లండన్‌తో పోల్చాలనుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీరంతా తెలంగాణలో 2, 3 ఏళ్లు పని చేయాలని సూచించారు. తమ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు కానీ, మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్‌ను మాత్రం అందిస్తుందని చెప్పారు.

**ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం :** ఒలింపిక్స్‌లో భారత్ దురదృష్టవశాత్తు స్వర్ణ పతకాలు గెలవలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఒలింపిక్స్?లో అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని సీఎం రేవంత్? రెడ్డి ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌లో పిలుపునిచ్చారు.

# రైతులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్





**-రైతు భరోసా కోసం రైతుల పక్షాన బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం...**
**-రైతు బంధు ఎత్తివేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోసం**
**- చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 20 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికలకు ముందు రూ 15వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని,కానీ ప్రస్తుతం చేతులు ఎత్తడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులకు భరోసా పోయిందని మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాందాస్,మఠం రాజశేఖర్ ధ్వజమెత్తారు.మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా ప్రధాన రహదారి పైన రైతు భరోసా ఎత్తివేత పై ఆదివారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకొని రైతు భరోసా కోసం ఎదురుచూస్తూ రైతులు అప్పులు చేసి ఆగమయ్యారని విమర్శించారు.తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేసిందని,కానీ తెలంగాణ వచ్చాక భూముల విలువలు కోట్లు పెరిగాయని,గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయని వెల్లడించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిస్థితి నానాటికి దిగజారుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం పూర్వస్థితికి చేరుతుందని పేర్కొన్నారు.ఏవేవో కొత్త ఆశలతో గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించాలని,ఆశలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిరి చేసిందని అన్నారు.రైతులను ఆదుకున్న బీఆర్ఎస్ సర్కారు దళిత బంధు ద్వారా దళితులను కూడా ఆదుకునేందుకు ప్రయత్నం చేసిందని,అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ పనిని విజయవంతంగా పూర్తి చేయలేకపోయామని ఇది తమ ఓటమికి కారణమైందని పేర్కొన్నారు. ఇకపై ప్రజా పోరాటాల ద్వారా నిత్యం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్తాపితం చేస్తామని వారు స్పష్టం చేశారు.దేవుళ్లను భయపెడుతున్నాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు దేవుళ్ళను సైతం భయపెట్టేలా ఉన్నాయని సుధాకర్ రెడ్డి,రాజశేఖర్,రాందాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాందాస్,మాజీ సర్పంచ్ పాల నర్సింలు,జనార్దన్ రెడ్డి,యూవ నాయకులు మఠం రాజశేఖర్,శంకర్,చాకలి యాదయ్య,కొత్తపల్లి ఆంజనేయులు,విఠలాపూర్ నాని,శేఖర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోషులను..శిక్షించాలి



**పాపన్నపేట,అక్టోబర్ 20(ప్రజాజ్యోతి):**

ఈనెల 14 న సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం అయినా సంగతి తెలిసిందే.దీన్ని నిరసిస్తూ పాపన్నపేటలో ఆదివారం బజరంగ్ దళ్ నాయకులు నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆశాఖ మండల అధ్యక్షుడు బోల కృష్ణ మాట్లాడారు.దేవాలయాలపై దాడి చేస్తే దోషులను కఠినంగా శిక్షించాలని,ఉరితీయాలని డిమాండ్ చేశారు.శనివారం హిందూ సంఘాలు సికింద్రాబాద్ బంద్ కు పిలుపునివ్వగా ఆరోజు పోలీసుల లాఠీ ఛార్జ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ తీరును విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఇందులో భాగంగా కార్యకర్తలు వెంకటేశం,గోపాల్,ఉదయ్,ప్రేమ్ సాగర్,శివకార్తీక్,శ్రవణ్,మాధవ్,వెంకట్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి



**-51,000 వేల రూపాయలు అందజేసిన పురుషోత్తం పిఈటి రిటార్డ్ టీచర్**

**బషీరాబాద్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానిర్మాణానికి ఆదివారం రోజు పురుషోత్తం ( పి ఈ టి ) 51,000/ రూపాయలు సాయిలు గురు స్వామికి అందజేయడం జరిగింది ఈ సందర్భంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ పిఈటి రిటైర్డ్ టీచర్ పురుషోత్తంకు అయ్యప్ప స్వామి దీవెనలు ఆయురారోగ్యంగా కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్పను కోరుకుంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రేఖ పవన్ ఠాకూర్, మాజీ ఎంపిటిసి వడ్డే శ్రీనివాస్, ఉల్లప్ప ఎక్స్ వైస్ ఎంపీపీ, విశ్వనాథం,బషీరాబాద్ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలి

**- జాతీయ రహదారి నిర్మాణంతో ఇండ్లు, వ్యవసాయ భూములు కోల్పోతున్నాం**
**- ఫ్లై ఓవర్ నిర్మించే వరకు మా నిర్మాణాలు కూల్చద్దు**
**- రంగధాంపల్లి గ్రామస్తులు**
**- రంగధాంపల్లిలో నిర్మాణ పనులు అడ్డుకుని డీఈఈ కి వినతిపత్రం అందజేత**



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలని రంగధాంపల్లి గ్రామస్తులు కోరారు. ఆదివారం రంగధాంపల్లి వద్ద రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులు అడ్డుకుని ఎన్ హెచ్ 765 డీజీ డీఈఈ కి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ రహదారి 765 లో భాగంగా తమ గ్రామ పరిధిలో బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుండి హుస్నాబాద్ రోడ్డు లో బ్రిడ్జి వరకు అండర్ పాస్ పనులు ప్రారంభించారని, దీంతో తమ ఇండ్లు, వ్యవసాయ భూములు కోల్పోతున్నామన్నారు. గ్రామస్తులందరం వ్యవసాయం పై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నామన్నారు. తమ పొట్ట కొట్టకుండా రాజీవ్ రహదారి మీదుగా ఫ్లై ఓవర్ నిర్మించి గ్రామస్తులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫ్లై ఓవర్ నిర్మించే వరకు నిర్మాణాలు కూల్చవద్దని, పనులను నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ నాగిరెడ్డి, వంగ తిరుమల్ రెడ్డి, ముత్యాల కనకయ్య, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ స్వామి, రజనికాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి,వంగ దుర్గారెడ్డి, రాజు,ఈర్లరంగం,ఆంజనేయులు, కనకరెడ్డి,సంజీవరెడ్డి, మధుసుధన్ రెడ్డి,జికూరి తిరుమల్,సింగారం శ్రీనివాస్,వంగ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి



**- ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:**

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం రాత్రి సీనియర్ జర్నలిస్ట్ జనంసాక్షి సిద్దిపేట బ్యూరో మన్నె వెంకటేష్ సోదరుడి వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను వారి ఇంటికి వెళ్లి నరేష్ కుమార్ -రుచిత లను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజానర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల. సాయిరాం, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, బి ఆరెస్ పట్టణ అధ్యక్షుడు కొండం. సంపత్ రెడ్డి, బి ఆరెస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు రెడ్డి. ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్స్ శ్రీనివాస్ యాదవ్, సుందర్, అరవింద్ రెడ్డి, యువజన నాయకులు జువ్వన్న. కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు, జ్యోతిష్య, ఆయుర్వేదంలో స్వర్ణనంది డాక్టరేట్ అవార్డు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో శ్రీ భక్త ఆంజనేయ దేవాలయ అర్చకులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆయుర్వేద ప్రముఖులు అయిన శ్రీ వరయోగుల వెంకటేశ్వర స్వామి గారికి తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణానంది మరియు డాక్టరేట్ అవార్డును తీసుకోవడం జరిగింది. తమిళనాడు కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వారిలో వాస్తు జ్యోతిష్య ఆయుర్వేద రంగంలో స్వయంకృషితో ఎదిగి ఎంతో ప్రజ్ఞ సంపాదించి ఎంతోమందికి సేవలు చేసినందుకు గాను రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డుతో పాటు డాక్టరేటును పొందడం జరిగింది.



# ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కు సంపూర్ణ మద్దతు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కు సంస్కృత ఉపన్యాసక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, మృత్యుంజయ శర్మ తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఒక రూపాయి మేయర్ గా ప్రసిద్ధి చెందిన కరీంనగర్ మాజీ మేయర్ విద్యావంతుడు సర్దార్ రవీందర్ సింగ్ సంస్కృత భాషకు ఇంటర్లో ఉపద్రవం వచ్చిన సందర్భంలో కరీంనగర్ లో సంస్కృత శంఖారావం ఏర్పాటు చేసిన విషయం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించారన్నారు. రవీందర్ సింగ్ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేయగల సమర్థత కలిగిన వ్యక్తి అన్నారు. రాబోయే రోజుల్లో శాసనమండలి సభ్యులుగా గెలిపిస్తే నిరుద్యోగుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నించగల సత్తా రవీందర్ సింగ్ కు ఉందన్నారు. అందు కొరకే సంస్కృత ఉపన్యాసక సంఘం నాలుగు వేల ఉపన్యాసకులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సంపత్, గౌరవ సలహాదారులు సురేష్, తిరుపతి, గణేష్, సుశీల్, రాజేష్, నాగరాజు, సిరిసిల్ల కౌన్సిలర్ భాస్కర్, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుడు పుల్లయ్య మృతి బాధాకరం



తొగుట అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):

మండలంలో వెంకట్రావుపేట లోని తన చిన్ననాటి మిత్రుడు ఎర్రోళ్ల పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని . వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం ప్రకటించి, వారి వంతుగా బియ్యం అందించారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో విజయకాంత్, సంపత్, ప్రశాంత్ ,నరేష్, ఆంజనేయులు,భాస్కర్ ,గణేష్ ,శీను ఉన్నారు..

# పోలీసు అమరుల త్యాగాలు మర్చిపోలేం

-బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్

తాండూర్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి :-



పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎన్నటికీ మర్చిపోలేమని బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం వారి ప్రాణాలను లెక్కపెట్టకుండా పోరాడి అశువులు బాసిన పోలీస్ అమరుల త్యాగాలు ఎన్నటికి మరిచిపోలేమని కొనియాడారు. ప్రతి ఏటా అక్టోబర్ 21న జరుపుకునే పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకునేలాగున ప్రభుత్వం ప్రకటించాలన్నారు. వారి త్యాగ ఫలితమే దేశాన్ని అన్ని విధాల అగ్రస్థానంలో పెట్టగలిగామన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా పాఠ్యాంశాలలో కూడా చేర్చాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిన్నకోడూరు ప్రజాజ్యోతి :

చిన్నకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 1994-95లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాములు, జగ్గారెడి, అంజిరెడ్డి, చంద్రారెడ్డి, పోచమల్లయ్య, సుందరయ్య, రాజమణి, లక్ష్మీనారాయణమ్మ లు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఏన్నో ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం చేశారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మదూరి నాగరాజు, పెద్ది రాజు, రవి, శివకుమార్, గూడ మహేందర్, విజయరెడ్డి, జాలపెల్లి మధు, తిరుపతి రెడ్డి, గుడుమల్ల రవి, ఉమాపతి, కవిత, సునిత, రజిత, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం







ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

వానకాలం రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం వెలికట్ట చౌరస్తాలో పార్టీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి పాలకులు శిస్తు పేరిట రైతుల దగ్గర నుండి అందరు కూడా డబ్బులు వసూలు చేసిన వారేనని, కేసీఆర్ మాత్రమే రైతులకు పెట్టుబడి సహాయం అందజేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేశాడని, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నాడని, ఏలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఏద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడ్డ దాఖలాలు లేవని రైతుల ఉసురు తగిలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకపోక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎకరానికి 15 వేలు పెట్టుబడి సహాయం చెల్లించాలని లేనిపక్షంలో రైతుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వంకు చరమ గీతం పాడాలి





**-రైతులకు రైతు భరోసా వెంటనే అందించాలి**
**-రాష్ట్ర ప్రభుత్వం ఆరు ఖగ్యారెంటీల అమలు చేయడంలో విఫలం**
**-రాయపోల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ**

**రాయపోల్ అక్టోబరు 20( ప్రజా జ్యోతి ):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ రైతులకు రైతు భరోసా తో పాటు రుణమాఫీ గృహలక్ష్మి తదితర పథకాలను సంవత్సరం గడిచిన ఇప్పటివరకు అమలు చేయలేదని రాయపోల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రైతులకు రైతు భరోసా రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన అన్నారు బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోల్ మండల కేంద్రంలోని రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగాబిఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు ఇస్తామని, కౌలు రైతులకు, రైతు కూలీలకు సైతం భరోసా అందిస్తామని హామీ ఇచ్చి , నేడు వానాకాలం భరోసాకు మంగళం పాడారన్నారు. రబీ కి సైతం కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాతనే ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ ఉంటే ఎకరానికి రూ.10 వేలు అయినా వచ్చేవని నేడు రేవంత్ ను నమ్ముకుంటే వొచ్చే 10 వేలు రాకుండా పోయాయన్నారు. డిసెంబరు 9 న 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు మోసం చేశారన్నారు. నాడు వరి ధాన్యంకు రూ.500 బోనస్ అని చెప్పి నేడు సన్న వడ్లకు ఇస్తామని రైతులకు డోఖా చేశాడన్నారు. తెలంగాణ రాగానే కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఎక్కడో ఉన్న గోదావరి జలాలు తీసుకువచ్చి తెలంగాణ ను కెసిఆర్ సస్యశ్యామలం చేశారన్నారు. 8 గంటల కరెంటు స్థానంలో 24 గంటల కరెంటు, రైతుకు పెట్టుబడి సహాయం కింద రైతు బంధు, రైతుబీమా, చెరువు, కుంటల ప్రక్షాళన చేసి రైతు బాంధవుడిగా నిలిచాడన్నారు. కరోనా సమయంలో ఆర్థిక సమస్యలు ఏర్పడినా సమయానికి రైతు బంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతు బంధు ద్వారా రైతులకు పెట్టుబడికి ఎరువులు, విత్తనాలు, కూలీల కోసం ఆసరాగా ఉండేవని, నేడు బంద్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు ఒక్కరేమిటి సబ్బండ వర్గాలు సమస్యలతో తల్లడిల్లుతంటే వారికిచ్చిన హామీలు పరిష్కరించకుండా మూసీ ప్రక్షాళన పేర రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన హామీలు పరిష్కరించకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మాయ మాటలు చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డి కి ప్రజా క్షేత్రంలో బుద్ది చెప్పాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య కోరారు.. ఇప్పటికే తెలంగాణ ప్రజలు ఎం కోల్పోయామో గ్రహించారన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉండేవారని, నేడు కష్టాలకు గురవుతున్నారన్నారు. కేసీఆర్ రెండు పంటలకే రైతు బంధు ఇస్తున్నారని, నేను మూడు పంటలకు ఇస్తామని రేవంత్ మాట్లాడి నేడు మోసం చేశాడని, రైతుల ఉసురు పోసుకుంటున్నాడన్నారు. రైతు బంధు డబ్బులు వాడుకొని పాక్షికంగా రుణమాఫీ చేశాడని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈసందర్భంగా వానాకాలం రైతు భరోసా ఇవ్వాలని, రుణమాఫీ 100 శాతం అమలు చేయాలని,ప్రజలకిచ్చిన హామీలు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో రాయపోల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్ గల్వ దయాకర్ రెడ్డి మాజీ ఆరేపల్లి సర్పంచ్ కర్ణాకర్ కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు బుజ్జి బాల్ నర్స్ మాదాస్ నవీన్ మాదాసు రంగారెడ్డి రాజిరెడ్డి గణేష్ లింగం రవి గల్వ దయాకర్ రెడ్డి జగపతి రెడ్డి స్వామి తిరుపతి మధు కనకయ్య రఫీ ప్రకాష్ మురళి గల్వ జీవన్ రెడ్డి సుంచనకోట మహేష్ గౌడ్ రాజనర్సు సందీప్ రెడ్డి పెయింటర్ రవి రఘుపతి రెడ్డి తుడుం మల్లేశం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్**



**రాయపోల్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూఢనమ్మకాలు నమ్మరాదని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. శనివారం రాత్రి దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో పోలీస్ కనువిప్పు ద్వారా ప్రజలకు సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో తల్లిదండ్రులు పాఠశాల, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్తగా ఉపయోగించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలి. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలి. మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి,రవీందర్,ఎల్లయ్య,తిరుమలయ్య, భార్గవి,రవీందర్ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త షేరి మహేష్ మృతి పార్టీకి తీరని లోటు

**-ఆ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది**
**-తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి**

**రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండలం టెంకపేట్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త శేరి మహేష్ మృతి చెందిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబాని పరామర్శించి ఆ కుటుంబానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తాజా మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయంఅందజేశారు శేరి మహేష్ పార్థివ దేవనికి పుల మాల వేసి నివాళులర్పించారు ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నాయకులు,తిరుపతి.కిషన్,సూరం నాగులు నర్సింలు, పెద్దల.రమేష్,మైసని.రాజు,బల్ రెడ్డి,రాజా




నర్సు,బుజ్జి,మధు,ఆంజనేయులు,విఠల్ తదితరులు ఉన్నారు

# ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

**జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్)**

ఝురాసంగం మండలంలో ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ డీఆర్పీ రమేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్గోయి, మచ్నూర్ గ్రామాలలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత బృందం కళాకారులు ఆటాపాటల ద్వారా హెచ్‌వీఐ, సుఖవ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి వాటి వివరాలను రహస్యంగా ఉంచుతామని వారు ప్రజలకు వివరించారు.

# రైతు భరోసా వెంటనే విడుదల చేయండి



-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.
-భారీగా ధర్నాకు హాజరైన రైతులు,నాయకులు.



పటాన్ చెరు/అక్టోబర్20(ప్రజాజ్యోతి)
కల్లబొల్లి మాటలతో రైతులను మోసం చేస్తూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని పటాన్ చెరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం జిన్నారం మండలం కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ,రైతు ల తో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను, నిరుద్యోగులను మోసం చేసిందని ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేశారని అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు వారిని నానా ఇబ్బందుల కు గురిచేస్తున్నారని అన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సంవత్సరానికి పది వేలు రూపాయలు ఇస్తే కాంగ్రెస్ పార్టీ గెలిచాక 15 వేలు రూపాయలు ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు రాష్ట్రంలో రుణమాఫీ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో జరగలేదని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు కమిటీలతో కాలయాపన చేస్తూ రైతులను విస్మరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు వాన కాలం డబ్బులు ఎకరం కు ఏడు వేల ఐదు వందలు చొప్పున రైతు భరోసాను విడుదల చేసి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో పార్టు ఆదేశాలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి,సోమి రెడ్డి, అంజయ్య యాదవ్, గడీల శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం గౌడ్, గోవర్ధన్ రెడ్డి,బిరఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్,ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు నవీన్, ఆంజనేయులు,శివరాజ్

# బాలానగర్ 2వ మహాసభలు విజయవంతం

-మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక.



బాలానగర్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :
ప్రజా ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే సిపిఎం ప్రధాన లక్ష్యమని జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలో సిపిఎం పార్టీ బాలానగర్ మండల మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణా రావు హాజరయ్యారు. మహాసభలను సీనియర్ నాయకుడు చెన్నకేశవులు జండాను ఆవిష్కరించగా సీనియర్ నాయకుడు వెంకటనరసయ్య సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణా రావుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని, మూసీ ప్రక్షాళనపై అఖిల పక్షం సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయాలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలానగర్ శోభన సెంటర్లో, శ్రీ శ్రీ నగర్ ప్రాంతంలో పాదచారుల వంతెన నిర్మించాలని, మండలంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్, వెంకట్ నర్సయ్య, కె ఎస్, శర్మ, విజయ, శంకర్, మాధవ్, చైతన్య, దీపరాజ్ మండల సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సభకు పార్టీ సభ్యులు జగన్, సుగుణ, భాగ్య లక్ష్మి, భారతి, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్నా



కల్హేర్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి
. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ప్రతి మండల కేంద్రంలో భారతీయ రాష్ట్ర సమితి. అధిష్టానం పిలుపు మేరకు బి ఆర్ ఎస్ నాయకులు బసవేశ్వర చౌరస్తా సమీపంలో ధర్నా నిర్వహించారు. కల్హేర్ మండలం లోని ప్రతి గ్రామానికి చెందిన రైతులు, బీ.ఆర్.ఎస్. తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి. ఆత్మ మాజీ చైర్మన్ రామ్ సింగ్.. మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు దగా చేసిందని. కల్పతరువు లాంటి రైతు భరోసా మటుమాయం చేసిందని. రెండు లక్షల పైన ఉన్న రైతులకు నేటి వరకు కునుకు చడి చప్పుడు లేకుండా మౌనం పాటిస్తుందని. చిన్న సన్నకారు రైతులకు నేటి వరకు రుణమాఫీ కాలేదని. వచ్చి పది నెలలు గడిచిన మాటలు పొల్లు మాటలు లాగా ఉన్నాయని రైతులకు బోనస్ అని చెప్పి బౌన్స్ చేశారని. మోసం చేసిన రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని. కల్హే ర్ ఎంపీటీసీ తడుగురి సంగప్ప మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతు సోదరులకు మోసపూరితమైన మాటలు చెప్పి ముఖ్యమంత్రి అయి చెప్పిన మాటలు మర్చిపోయినట్లు కనిపిస్తున్నది రైతుబంధు. వర్షాకాలం గడిచిపోయింది పంటలు చేతికి వస్తున్న కానీ రైతు బంధు పోయింది రైతులకు ఇచ్చిన హామీని రైతు రుణమాఫీ కానీ రైతులకు వెనువెంటనే భేషరతుగా రుణమాఫీ చేయాలని వాపోయారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఆత్మ చైర్మన్ మాట్లాడుతూ రైతు భరోసా పై ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ సర్కారుపై నాయకులు దుయ్యబట్టారు ప్రతి మాటను ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని రైతులు గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్తారని అయినా తెలిపారు ఈ ధర్నాలో కో ఆప్షన్ సభ్యుడు డాక్టర్ అలీ. ఎక్స్ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్.. ఆప్షన్ మెంబర్ అబ్దుల్ గని. మాసన్‌పల్లి. నారాయణ పటేల్. పెరుమాళ్ బాలయ్య. రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు

## జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు

– రోడ్డు ను పరిశీలించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు



పరిగి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):
హైదరాబాద్ బీజపూర్ జాతీయ రహదారి 163 పై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగున్నందున, వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జాతీయ రహదారి 163 బీజపూర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు నాందేవ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి చెన్గోముల్ ఎస్ఐ యస్. మధుసూదన్ రెడ్డి రహదారిని పరిశీలించారు. మన్నెగూడ చౌరస్తా, చీలపూర్ గేట్, పూడూరు గేట్, రాకంచెర్ల గేట్, సోమంగుర్తి గేట్ తోపాటు స్టీల్ ఫ్యాక్టరీ గేట్ వద్ద రోడ్డు ను పరిశీలించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా రాంబుల్ స్ట్రిప్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, స్టడ్స్ లను రెండు రోజులలో ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని చెన్గోముల్ ఎస్ఐ యస్. మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

– డ్రగ్స్ ను వినియోగిస్తూ నేరాలకు పాల్పడుతున్న యువత
– నేరాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు నిఘా ఉంచాలి
– గ్రీన్ ఫార్మాసిటీ పిఎస్ సిఐ కృష్ణంరాజు

యాచారం, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తుల్ని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ కృష్ణంరాజు ఆదివారం తెలిపారు. ఈనెల 19న బేగర్ కంచె సమీపంలోని సర్వీస్ రోడ్డు సమీపంలో నిషేధిత డ్రగ్స్ ను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎస్సై తేజం రెడ్డి ఇతర పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో 1). సురేష్ కుమార్, 2). దినేష్ కుమార్, 3). సునీల్ కుమార్ ఉన్నారని వీరంతా రాజస్థాన్ నుంచి వచ్చి నాదర్ గుల్ లో నివాసమంటూ అమెజాన్ కంపెనీ వద్ద పనిచేసే కూలీలకు నిషేధిత డ్రగ్స్ ను అధిక ధరలకు విక్రయించేందుకు వెళ్తుండగా వీరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి ఓపియం 100 గ్రాములు, కేజీ పాప్పీ స్ట్రా, పాప్పి స్ట్రా పొడర్ 100 గ్రాములు స్వాధీనం చేసుకున్నామన్నారు. యువత జల్సాలకు బెట్టింగులకు అలవాటు పడి ప్రభుత్వం నిషేధించిన డ్రగ్స్ ను వినియోగిస్తూ నేరాలకు పాల్పడుతు వారి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ వినియోగించే యువత పట్ల తల్లిదండ్రులు నిఘా ఉంచాలని తల్లిదండ్రులకు సీఐ కృష్ణంరాజు సూచించారు.

# శాంతియుతంగా నిరసన తెలిపిన హిందూ సంఘాల పై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషం



-మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్...

కూకట్ పల్లి, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :

సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం పై దాడికి నిరసనగా శనివారం సికింద్రాబాద్ బంద్ సందర్భంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందూ సంఘాలపై పోలీసుల అత్యుత్సాహంతో జరిగిన లాఠీఛార్జ్ లో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ బీజేవైఎం నాయకుడు సాయి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలసి సాయి నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రభుత్వం యొక్క తీరును ఎండకడుతూ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యారావు, బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొంగర కలాన్ లో కలెక్టరేట్ ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది



-ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలను ప్రక్కదోవ పట్టించారు

-సాక్షాత్తు రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చలేదు

-నియోజకవర్గం అభివృద్ధికి తప్ప తన కోసం ఏనాడు తన వద్దకు రాని మంచి రెడ్డి కిషన్ రెడ్డి

-దసరా సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి)

ప్రజాస్వామ్యంలో పోటీ ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రంగారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ లో ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని, అందుకు కారణం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు,రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి లపై సబితమ్మకు ఉన్న ప్రేమతో అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని సంకల్పంతో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని,ఆ ఘనత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ కే దక్కుతుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గం పరిధిలోని బొంగులూరు ప్రమిద కన్వెన్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ దసరా సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష ఉద్యోగాలు కల్పించే ఫాక్స్ కాన్ కంపెనీ వచ్చినప్పుడు మహేశ్వరం ఇబ్రహీంపట్నం పక్కనే ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రైవేటు పెట్టుబడిని ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి తీసుకువచ్చిన ఘనత కెసిఆర్, సబితమ్మ, మంచిరెడ్డి కిషన్ రెడ్డి ల కే దక్కుతుందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తుపాకి రాముడు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దినెక్కి ఇచ్చిన వాగ్దానాలు మరిచారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు తాము అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని, సీఎం కేసీఆర్ భిక్షం వేసినట్టుగా 10 వేలు ఇస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 15 వేల రూపాయలు ఇస్తామని రొమ్ము గుద్ది చెప్పారని ఇంతవరకు ఎంతమంది ఖాతాలో రైతుబంధు వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. గత దసరా పండుగ కు ముందు ఎన్నికల సమయంలో ఢిల్లీ నుండి వచ్చిన రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి కెసిఆర్ కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొట్టండ్రి నేను రెండు లక్షల ఉద్యోగాలు మొదటి సంవత్సరంలో మీకు ఇస్తాను అన్నారని, సంవత్సరం దగ్గరికి వస్తున్న ఉద్యోగాలు రాలేదని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ, సీఎంగా రేవంత్ రెడ్డి మాత్రం ఉద్యోగాలు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. వారి హక్కుల కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వం వారిపై లాఠీ చార్జి చేయిస్తుందని, పోలీసు సోదరులు గుర్తించుకోవాలని ఆ విద్యార్థుల నుండే మీకు బాసులుగా డీఎస్పీలు, ఎస్పీలు, ఆర్డీవోలు వస్తారని వారిపై లాఠీ చార్జీ చేసిన వారి వివరాలను తెల్ల కాగితంపై వ్రాసుకుంటున్నారని జాగ్రత్త అన్నారు.ఫ్రీ బస్సు స్కీమ్ తో మహిళల మధ్య గొడవలు పెడుతు మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అధికారం చేపట్టి 11 నెలలు కావస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక మంచి పని చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి మంత్రిగా అనుభవం లేదని రేపు ముఖ్యమంత్రి అయితే ప్రభుత్వాన్ని ఎలా నడిపిస్తావని ఒకరు ప్రశ్నిస్తే నా పని గుంపు మేస్త్రి పని అన్నారని, గుంపు మేస్త్రి నిర్మాణాలు చేస్తాడని, సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణాలను కూల్చే పని చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీపరుడైన మోసగాడని, రాజకీయ నాయకుల మైన మేము మోసమే చేస్తామని, మా చేత ప్రజలు మోసపోవాలని కోరుకుంటారని, గతంలో సోనియా గాంధీ దేవత కాదని బలిదేవతని అన్నారని, వేల మంది ప్రాణాలను బలిగొని తెలంగాణ ఇస్తే అది మంచిదా అన్నాడని,రాహుల్ గాంధీ ముద్దపప్పు అని అన్నారని కావాలంటే ఆయన మాట్లాడిన మాటల వీడియోలు చూపిస్తానన్నారు. తమ పార్టీ నుండి కూడా కొన్ని తప్పులు ఉన్నాయని, మేము కూడా తప్పు చేయలేదని అనలేమని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి బాగా జరిగిందని అతి ఆత్మవిశ్వాసంతో ప్రజల్లోకి వెళ్లకపోవడంతో నష్టం వాటిల్లిందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి),పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం, జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



- శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...

కూకట్ పల్లి, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :

ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ జయ శంకర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం జయ శంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతు ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించటం గొప్ప పరిణామం అని అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు డి. వై. నాయుడు, ఎంబీబీఎస్, ఏ ఎఫ్ ఐ హెచ్(మెడికల్ డైరెక్టర్) సౌమ్య(గైనకాలోజిస్ట్), ఉమా(ఫిజిషియన్), వెంకట కుమారి, విజయ్ భార్గవ్(జనరల్ మెడిసియన్) స్టాఫ్ స్వప్న, సుధారాణి, సువర్ణ, అనిల్ తో కలిసి ప్రజలకు ఈసీజి, బిపి, షుగర్, జనరల్ హెల్త్

గైనకలజిస్ట్, ఫిజీషియన్ సేవలు అందించారు. సుమారు 350 మంది వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎం.విగ్నేష్, జయ శంకర్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా



సంగారెడ్డి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)

రైతు భరోసా పై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మార్చడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపుమేరకు ఆదివారం రాయికోడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఆందోళనలు చేశారు. ప్రధాన రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తూ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు మద్దతుగా ఇచ్చిన మాట మేరకు తక్షణం రైతు భరోసా అమలు చేయాలని గులాబీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టెంపుల్ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్, మాజీ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, మండల యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్, సీనియర్ నాయకులు కాశి బసవరాజు పటేల్, సీనియర్ నాయకులు ఇటికేపల్లి రాజు, పవన్ సౌకారి, సంగమేష్, హనుమంతరావు, మల్లేష్ పటేల్, అశోక్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీకి అడ్డుపడితే మరో ఉద్యమం తప్పదు

**-తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్..**



**కూకట్ పల్లి, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :**
మూసీకి అడ్డుపడితే మరో పోరాటం తప్పదని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ అంటే పోరాటాల గడ్డ అని రెచ్చగొడితే రెచ్చిపోరని అన్నారు. మూసీకి అడ్డుపడితే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఫాంహౌజులను ముట్టడిస్తామని హెచ్చరించారు. మూసీ నీళ్లతో క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తుల, అలెర్జీ వంటి తీవ్రమైన జబ్బులు వస్తున్నాయని అన్నారు. పదేండ్ల కింద్ర కూలిపోయిన కాళేశ్వరం డీపీఆర్ కు 33 కోట్లు చెల్లించారు ఇప్పుడు మాపై గగ్గోలు చేస్తున్నారు. మూసీ డీపిఆర్ చేసిన మెయిన్ హార్ట్ టీ కంపెనీపై కేటీఆర్ వి అసత్య ఆరోపణలుచేస్తున్నారు. కాళేశ్వరం డీపీఆర్ చేసిన వ్యాప్కోస్ ను ఒరిస్సా, గుజరాత్ బ్లాక్ లిస్ట్ లో పెట్టాయని, కేటీఆర్ స్నేహితుని కంపెనీ గ్లోబరీనాతో పదుల సంఖ్యలో విద్యార్థుల మరణాలుజరుగుతున్నాయని అన్నారు. పదేండ్లు ఎస్సెల్బీసీ సొరంగం పడావుపెట్టి నల్గొండను నాశనం చేసిన కేసీఆర్ కదా అని, ఎస్సెల్బీసీ బేరింగ్ కోసం సీఎం, అమెరికాకు పోయి రాబిన్స్ టన్నెల్ సీఈఓ లాక్ హంను కలిసామని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరంలో లక్షల కోట్లు దోచుకుతున్నారు.
డబ్బుందనే అహంకారంతో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రెచ్చిపోయి మాట్లాడుతున్న కేటీఆర్ స్పెల్లింగులు వచ్చా అంటూ మిడిసిపడుతున్న కేటీఆర్ కు సంస్కారంగా మాట్లాడం వచ్చా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ రాజకీయాల కోసం నల్గొండ ప్రజలు బలికావాలా..? అప్పుడు అగ్గిపెట్టే దొరకలేదని హరీష్, శ్రీకాంతాచారి ప్రాణం తీసిండు. ఇప్పుడు కేటీఆర్ బుల్డోజర్లకు అడ్డం పడుకుంటా అంటూ అమాయకులను రెచ్చగొడుతున్నరు. యువకుల ప్రాణాలు తీసేందుకు ప్రయత్నిస్తున్న కేసిఆర్ కుటుంబం రాజకీయాల పట్ల యువకులు జాగ్రత్తగా ఉండాలే అని అన్నారు. ఎస్టీపీల పేరుచెప్పి నల్గొండను ముంచాలని కేటీఆర్ చూస్తున్నారని అన్నారు. కేసిఆర్ దళిత ముఖ్యమంత్రి అబద్ధాన్ని పునికిపుచ్చుకొని, నల్గొండను మోసం చేయాలని చూస్తున్నాడని అన్నారు. మాది పనిచేసే ప్రభుత్వం రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, రైతురుణమాఫీ చేసినం ఇంకా చేస్తామని అన్నారు. మూసీ నిర్వాసితులకు నష్టపరిహారంతోపాటు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేటీఆర్ వైకరి చూస్తుంటే నల్గొండ ప్రజల రక్తం మరుగుతుందని అన్నారు. రూ. 7 లక్షల కోట్లు దోచుకొని నల్గొండలో ఏ ప్రాజెక్టును పూర్తిచేయలేదు. పనికిరాని మల్లన్నసాగర్ లో మాత్రం 50 టీఎంసీల నీళ్లు నింపారాని, పోలీసులను పెట్టి నిర్వాసితులపై దౌర్జన్యం చేసిన కేసీఆర్ అల్లుడు హరీష్ ఫాంహౌజు భూమికి మాత్రం మినహాయింపు చేశారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి నల్గొండ ప్రజలంటే ఎందుకు అంత కోపం, నల్గొండ ప్రజలకు ఇంత విషం ఇచ్చి చంపండంటూఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ మాటలు తీవ్రంగా బాధించాని చెప్పిన గొల్ల జాన్ నల్గొండ ప్రజలు కేటీఆర్ మాటలతో కుమిలిపోతున్నారు. ఇక మాకు పోరాటమే శరణ్యం, వారు వారి వైకరి మార్చుకుంటే మంచిది లేదంటే రాజకార్లను తరిమికొట్టినట్టు తరుముతం అని అన్నారు. మూసీ శుద్ధీకరణకు పూనుకున్న ముఖ్యమంత్రికి గొల్ల జాన్ ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయాల జోలికి వస్తే ఖబడ్దార్ బిడ్డ

**- కల్లెం నవజీవన్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన హిందువుల పైన పోలీసులు అత్యుత్సాహంతో చేసినా లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా హిందువుల పట్ల హిందూ దేవీ దేవతల పట్ల విద్వేషాలు రెచ్చగొడుతూ నగరంలో మీటింగ్లు పెట్టుకుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని.. గతంలో హైదరాబాద్ లో జరిగిన ఉగ్రదాడులను మర్చిపోయారా లా అండ్ ఆర్డర్ కాపాడే బాధ్యత ప్రభుత్వానిది.. ప్రభుత్వం కళ్ళు కప్పి , పక్కన ఉన్న మసీదులో 30 మందికి పైగా విద్వేషపూరితమైన శిక్షణ ఎలా, ఇచ్చారన్న విషయంపై విచారణ జరపకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందువుల పైన లాఠీఛార్జ్ చెయడం అమానుషమని, కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వచ్చిన మురా వివరాలు బయటపెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు. ఇకపై దేవాలయాలపై ఎలాంటి దాడులకు పాల్పడిన ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంఘీ అశోక్ , గోవింద చారి ఇతర బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే యంబిఎస్సీ 57 కులాల నిరసనదీక్షకు

**-హోలియదాసరి కులస్తులు తరలిరండి**

**జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్)**
దళితుల్లో అత్యంత వెనుకబడ్డ షెడ్యూల్డు కులాలు 57 యంబిఎస్సి సమస్యల పరిష్కారం కోసం నేడు అక్టోబర్ 21న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వేంకటేశం మోచి ఆధ్వర్యం లో జరిగే నిరసనదీక్షకు సంగారెడ్డి జిల్లాలోని 57 ఎంబిఎస్సీ ఉప కులాల ప్రజలు హోలియ దాసరి జాతీ కులస్తులు వేలాదిగా తరలిరావాలని ఎస్సీ 57 కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు టేకుమట్ల గణేశ్ హోలియ దాసరి పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎంబిఎస్సీ 57 ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ కులపత్రాలను ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్ ల ద్వారానే ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కమ్మలి వెంకటేశం, వాటం నర్సింలు, టేకుమట్ల దశరథ్, చిన్న సాయన్న, రాంశెట్టి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ





**- ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆరోగ్యమే అతిపెద్ద ఆస్తి**
**- ఉచిత వైద్య శిబిరంలో అవగాహనా కలిపించిన డా. సాహిత్య**

**మొయినాబాద్ అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)**
మొయినాబాద్ మండల కేంద్రంలోని కనకమామిడి గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సన్ సిటీ లో ఉన్న ప్రాక్సిన్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన డాక్టర్ లు రాజేంద్ర ప్రసాద్ (న్యూరో అండ్ స్పైన్ సర్జన్) మరియు డా. సాహిత్య (జనరల్ ఫిజిషియన్ డైబెటాలోజిస్ట్) మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు, ఇప్పుడు ఉన్న ఆహార అలవాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శారీరక దృఢత్వం పెంచుకోవాలని మంచి ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా రోగాలు దరిచేరవు అని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో అన్నిటికంటే ఎక్కువ ఆస్తి ఆరోగ్యమే అని దాని జాగ్రత్తగా కాపాడుకోవాలని వారు సూచించారు.గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశాం అని గ్రామ అంబేద్కర్ యువజన నాయకులు తెలిపారు.చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేసారు. ప్రాక్సిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది ఉచిత శిబిరం తమ ఊరికి ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు హాస్పిటల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, జ్వరం, సర్ది, కీళ్ళ నొప్పులు మరియు నరాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు.అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు రాగిచెట్టు నరేందర్, జుంజూరు అభిషేక్, మాచనపల్లి చంద్రకాంత్, తొంట శ్రవణ్ కుమార్, కార్తీక్, అజయ్ మరియు మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి గణేష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మద్రి రాంరెడ్డి,గ్రామ యువకులు ఆలూరి మహేష్ యాదవ్, వన్నాడా శివ కుమార్, సందీప్ రెడ్డి, అనమోని శ్రీధర్ (అడ్వకేట్) మరియు గ్రామ పెద్దలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ హిందూ ధర్మ పరిరక్షణే ఆర్ఎస్ఎస్ లక్ష్యం





- ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రాంప్రసాద్
- చేవెళ్లలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**చేవెళ్ల అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):**

దేశ రక్షణ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని తెలంగాణ ప్రాంత ఉద్యోగి శాఖల ప్రముఖ్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రాంప్రసాద్ జీ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఆదివారం చేవెళ్ల ఖండ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి పురవీధులకుండా స్వయం సేవకులు పద సంచాలన్ చేశారు. అనంతరం స్థానిక వివేకానంద కళాశాలల ప్రాంగణంలో నిర్వహించిన శతాబ్ది వేడుకలలో వక్త రాంప్రసాద్ జీ మాట్లాడుతూ.. సమాజాన్ని మేల్కొల్పడం, ప్రజలను చైతన్యవంతం చేయడం ఆర్ఎస్ఎస్ శాఖల ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం పని చేయాలని.. ధర్మ రక్షణ కోసం జీవించాలని సూచించారు. ప్రపంచానికి జ్ఞాన బిక్ష పెట్టిన భారత సంస్కృతి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రస్తుతం 60 దేశాల్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యువత దేశ హితం కోసం దీక్ష భూనాలని, హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. హిందూ దేవాలయాలపై ముష్కరుల దాడులను ప్రతి



ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చత్రపతి శివాజీ, వివేకానంద వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని, సమరయోధుల చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో చదువు చెప్పించినప్పటికీ మాతృభాషను విస్మరించొద్దని తెలిపారు. మతమార్పిడులు, లవ్ జిహాదీ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉత్సవాల్లో పాలమూరు విభాగ సహకార్యవహ కేరెల్లి అనంతరెడ్డి, చేవెళ్ల కండ సంఘచాలక్ కృష్ణారెడ్డి, దేవర గోపాల్ రెడ్డి, మల్లేశం, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవెల్ల రాజేష్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి, అక్టోబర్20 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ అయిన రేవెల్ల రాజేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని,ఆయన అభిమానులు కార్యకర్తలు కాలనీలో కోలాహంగా,రాత్రి వేడుకలు నిర్వహించడం జరిగింది,అలాగే ఉదయం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి అయిన వి. జగదీశ్వర్ గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన యొక్క అభిమానం మేరకు షాలువాతో జగదీశ్వర్ గౌడ్ సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.నోరు తీపి చేస్తూ,, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంబీసీ చైర్మన్ అయిన జరిపేటి జైపాల్ రేవెల్ల రాజేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే రాజేష్ జరిపేటి జైపాల్ జన్మదిన పురస్కరించుకొని వారికి కూడా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు ఆయనకు తెలియజేయడం జరిగింది.పార్టీ కొరకు నిరంతరం కష్టపడే వ్యక్తి రాజేష్ ,ప్రజలలో



ఆదరభిమానాలు చూరగొంటున్న నేటి యువ నాయకుడు, ఎల్లవేళలా అందరితో ఉంటూ సహాయ సహకారాలు అందించే మంచి వ్యక్తి అని కొనియాడడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కుమార్ రేవెల్లే సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జెరిపేటి జైపాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):**

బ డుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి జెరిపేటి జయపాల్ అన్న కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బిసి సంక్షేమం కోసం అనేక సేవలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంబిసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అన్న ఇంకా అత్యున్నత పదవులు అధిరోహించాలని బీసీల తరపున బీసీల హక్కుల కోసం కృషి చేయాలని అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బీసీల నాయకుడిగా వర్ధిల్లాలని అన్నారు.బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి శ్రీ జెరిపేటి జైపాల్ అన్న అని అన్నారు.పేదల పట్ల పెన్నిధి అని అన్నారు. బీసీల పంచన నిలబడి వారి హక్కులను సాధించే విధంగా కృషి చేయాలని బీసీలను ఐక్యమత్యం చేయాలని అన్నారు.ఈ క్రమంలో ఆ దేవుడు మీకు పట్టు విడవని, అలసిపోని, సోలసిపోని ఆరోగ్యం ఇవ్వాలని అన్నారు.జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న యువజన బిసి నాయకులు రాజు రాంచందర్,బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్, శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్,ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్, గచ్చిబౌలి శ్రీనివాస్ పటేల్, లక్ష్మీనారాయణ గౌడ్, అశోక్ గౌడు, కృష్ణ గౌడ్,రాజేష్ ముదిరాజ్,వడ్డెర సంఘం నాయకుడు కృష్ణ, రాములు, మరియు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయకలయిక



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)**

ప్రతి విద్యార్థికి వారి జీవితం లో మొదటి స్థానం జన్మనిచ్చిన తల్లిదండ్రుల కు రెండవ స్థానం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు దక్కుతుంది.ఒకే చోట విద్యనభ్యసించిన ఆ విద్యార్థిని విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు 36 సంవత్సరాల తరువాత ఒకచోట కలుసుకున్నారు.వారి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని మధురనుభూతి చెందారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా వెలిగొండ మండలం వేముల కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1992 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులు కలుసుకుని మనసులోని భావాలకు పంచుకున్నారు. చిన్న వయసులో తాము చేసే అల్లరికి గురువులు విధించే శిక్షలు గుర్తు తెచ్చుకొని అవి ఒక తీపి జ్ఞాపకం అని,ఆ శిక్ష లే తమ జీవితానికి బాటలు వేశాయని,తల్లిదండ్రుల తరువాత విద్యార్థులను దండించే హక్కు కేవలం గురువులకే ఉంటుందని వారు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి 36 సంవత్సరాలు గడిచిన వారు తమ గురుభక్తిని మరువక ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తమను గౌరవించడం పట్ల ఉపాధ్యాయులు ఉబ్బితబ్బిబ్బయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమే, యాదగిరి,అయోధ్య రామయ్య, కృష్ణయ్య, మల్లేశారు,పూర్వ విద్యార్థులు అనిత, హేమలత, సైదమ్మ, నిర్మల, భాగ్యలత, కృష్ణవేణి, సుల్తాన్ బేగం, భాగ్యమ్మ, ధనమ్మ,కాడిగళ్ల శ్రీనివాస్, గుండు ఈశ్వర్,అంబటి శ్రీనివాస్,గున్నయ్య జడిగా సత్తయ్య,పోలబోయిన సత్తయ్య, చెక్క మల్లేష్, బోడ భాస్కర్, రమేష్,బోయిన మచ్చ గిరి,చంద్రశేఖర్,వేణు శర్మ,పాల్వాయి శేఖర్,వెంకట్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మనిషిలో పరివర్తన తెచ్చే నిలయాలు ఆలయాలు

- వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట
- పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి
- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



**యాచారం, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):**

నందివనపర్తిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఉదయశ్రీ, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఇతరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనకు దోహదపడేవి ఆలయాలని ఆధ్యాత్మిక ధైనందిన జీవితంతోనే మానవ జీవితం అలరారుతోందని అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని అవి మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలని అన్నారు. దేవాలయాల వల్లే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దేవాలయం మరింత అభివృద్ధి చెందేలా మున్ముందు తమ సహకారం ఉంటుందని అన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో జ్ఞాన సరస్వతి ఆలయ ఫౌండర్ సదా వెంకట్, కొండూరి రామనాథం, భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెంపుడు జంతువుల దత్తతకు 'మార్స్ పెట్‌కేర్' కృషి



హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :

పెంపుడు జంతువుల సంరక్షణ, పోషకాహారంలో ప్రఖ్యాతి గాంచిన మార్స్ పెట్‌కేర్ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన, వదిలివేయబడిన పిల్లులు, కుక్కలను అక్కున చేర్చుకునేలా శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో దత్తత కార్యక్రమాలను నిర్వహించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో ప్రముఖ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ సహకారంతో పాటు దేశ వ్యాప్తంగా పలు ఎన్‌జీఓల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లతో పెంపుడు జంతువులకు సురక్షితమైన వాతావరణాన్ని, పోషణను అందించడంలో మార్స్ పెట్‌కేర్ తన నిబద్ధతను ప్రతిబింబించిందని అన్నారు. మార్స్ పెట్‌కేర్, బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్త భాగస్వామ్యంతో భారతీయ జాతులపై ప్రత్యేక దృష్టి సారించి, పెంపుడు జంతువుల దత్తతపై అవగాహనను, ప్రోత్సాహానికి నాయకత్వం వహించిందన్నారు. పెంపుడు జంతువులను దత్తత తీసుకోవడం వల్ల కలిగే ఆనందం, సంతృప్తి, అనుబంధం, ఆత్మీయతను విశ్వవ్యాప్తం చేసేలా నిర్వహించిన ఈ పెట్ అడాప్షన్ డ్రైవ్ ప్రస్తుత పండుగల సీజన్‌ను మైమరపించిందని హైదరాబాద్ బ్లూ క్రాస్ చైర్‌పర్సన్ అమల అక్కినేని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన మార్స్ పెట్‌కేర్, బ్లూ క్రాస్ రెండు దశాబ్దాలుగా సన్నిహిత భాగస్వామ్యంతో విశేష కృషి చేస్తున్నాయన్నారు.

# ఘనంగా ఎమ్ కే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవము

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి




ఖర్మన్ ఘట్ లోని ఎమ్ కే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవ ము ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సినీ హీరో ఆకాష్ పూరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడినటువంటి డబ్బును కొద్ది మొత్తంలో దాచుకున్నట్టయితే అది పెరిగి ఏదో ఒకసారి మనకు ఉపయోగపడుతుందనిఈ ఈ సందర్భంగా అన్నారు అనంతరం చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ ముడుపు రాజిరెడ్డి టీఆర్ఎస్ యూత్ నాయకులు రవి ముదిరాజ్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ చౌగొనిమల్లేష్ గౌర శ్రీనివాస్ పార్టీలకు అతీతంగా హాజరు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ పొదుపు ప్రతి మానువుడికి అవసరం ఆ పొదుపు ఈ చిట్ ఫండ్ లొ చేయండి లక్ష అధికారులు కాండీ చిన్న ఉగ్యోగాలు చేసే వారి నుండి పెద్ద ఉద్యోగం చేసే వారికి మంచి అవకాశం ఉంటుంది మేనేజర్ కుందేళ్ళ మహేష్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చిట్ ఫండ్ గవర్నమెంట్ సూచనల ప్రకారం మా చిట్ ఫండ్ పని చేస్తుంది కస్టమర్స్ కి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఆశీర్వాదంతోటి రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతా ఉంది అని తెలియజేశారు మా దగ్గర ఒక లక్ష రూపాయల నుండి 50 లక్షల వరకు గ్రూప్స్ అందుబాటులో ఉన్నాయి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిషోర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

చేవెళ్ల అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):





చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1998-1999 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని జికేఆర్ ఫామ్ హౌస్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో ఉంటే వారికి అండగా ఉంటామని అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విజయ్ కుమార్, బుచ్చిరెడ్డి నాగరాజు మనోహర్ రెడ్డి సున్నపు వసంతం జనార్ధన్ చారి రాములు శ్రీనివాస్ లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చన్వెల్లి పామేన బస్తేపూర్ గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే

**– ఆద్యంతం అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

యాచారం, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):



మేడిపల్లి జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. 1996 - 97 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన వారంతా నగరంలోని సింధూర హోటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 27 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న వారందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన బాల్య స్మృతులను నెమరు వేసుకుంటూ జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులేనని అన్నారు. కులమతాల హద్దులు చెరిపివేసేది కేవలం స్నేహం మాత్రమే అన్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల్ని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం టీచర్లు మాట్లాడుతూ.. నాటి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన వివిధ రంగాల్లో స్థిరపడడం సంతోషంగా ఉందని అన్నారు. పట్టుదల, క్రమశిక్షణ కలిగిన పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులు వీలైనంతగా సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. సమ్మేళనంలో టీచర్లు జంగయ్య, జనార్దన్ రెడ్డి, మాధవి లత పూర్వ విద్యార్థులు పాశ్ఛ భాష, దెంది ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలి దసరా మేళ

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ పరిధిలోని ఆటోనగర్ హరిణి వనస్థలి జింకల పార్కులో ఘనంగా జరిగింది సభ అధ్యక్షతన పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అంగరంగ వైభవంగా అతిరథ మహారథుల మధ్యలో కార్యక్రమ నిర్వహణ జరిగింది ఈ కార్యక్రమం ఎల్బీనగర్ పరిధిలో ఉన్న పద్మశాలి ఆత్మీయ బంధువులు హాజరు ఆటపాటలతో మహిళలు ఉత్సాహాన్ని చూపించారు సభాస్థలి మీద పాటలతో ప్రజలను ఆకట్టుకునే విధంగా నిర్వహణ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులుఈటెల రాజేందర్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ ఏది తనంతట తానై దరికి చేరదు పోరాడితేనే దేనినైనా సాధించగలుగుతాము అప్పుడే అవకాశాలు పొందుతాము అని సభను ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడారు పలువురు వక్తలు మాట్లాడుతూ పద్మశాలీల హక్కులను సాధించాలంటే ఐకమత్యం ఎంతో అవసరం రాజకీయంగా అడుగులు వేసి రాజ్యాధికారాన్ని పొందినప్పుడే రాజ్యాంగం ప్రకారం మనకు రావలసిన హక్కులు అన్ని పొందుతాము స్థానిక సంస్థల్లో కూడా పోటీ చేసి సత్తా చాటాలి బీసీ కులగణన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉంది అని వాపోయారు కార్యక్రమ నిర్వహణకు వచ్చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం





- డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి
- రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే వేయాలి
- చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

**చేవెళ్ల అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):**

రైతుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇస్తానన్న రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రైతు భరోసా నిధులు వెయ్యాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలో జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమంలో సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలిన వాటిని అమలుపరచడంలో విఫలం చెందిందన్నారు. రైతులకు రుణాలు మాఫీ కాలేదని అరకొరగా రుణమాఫీ జరిగిందన్నారు. రైతు భరోసా కు సంబంధించి ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు రైతుబంధు ఇవ్వాలో ప్రభుత్వమే రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన విషయం గుర్తు చేశారు. అధికారం చేపట్టి సంవత్సరం అవుతున్న రైతు భరోసా ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కట్టుబడి పని చేసిందన్నారు.రబ్బీ సీజన్ వచ్చిన రైతులకు వర్షాకాలం రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారని వారికి వెంటనే రైతు భారోస నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేశమొళ్ల ఆంజనేయులు, నాగేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, నరహరి రెడ్డి, అంజన్ గౌడ్, భాను, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘని, తోట చంద్రశేఖర్, శేరి రాజు, ఆరిఫ్ మియా, నవీన్, కుమార్, ఎర్ర మహేందర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ యు అర్థ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయండి

- పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత మహేందర్

**చేవెళ్ల అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):**







పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చేయాలని చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో పిడిఎస్ యు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్థ శతాబ్దోత్సవ సన్నాహక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత మహేందర్ మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యా, కామన్ విద్యా విధానం, సమ సమాజం నూతన ప్రజాస్వామిక విప్లవం లాంటి ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడిన సంస్థ పిడిఎస్ యు 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు బాధ్యతగా కొట్లాడుతూనే విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ కు, వ్యతిరేకంగా పోరాడుతుంది. అని అన్నారు.అదేవిధంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానా పురం రాజేష్ మాట్లాడుతూ.. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే సమ సమాజం కోసం సాగె పోరాటంలో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు. కామ్రేడ్ జాజిరెడ్డి, జే.సి.ఎస్. ప్రసాద్, వారి అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో కేసులను నిర్బంధాలను అధిగమించి విప్లవోద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం పిడిఎస్ యు విద్యార్థి సంఘం అని అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి 75 సంవత్సరాలు అయినా ఇంతవరకు పేదవారికి విద్య, వైద్యం, ఉపాధి, దొరకడం లేదు అని అన్ని రంగాల్లో అసమానతలు పెరిగిపోతున్నాయి. పాలకులు మారుతున్న వారి స్వభావం విధానాలు మారడం లేదు విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను పాలకులు పెంచి పోషిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన జాతీయ విద్యా విధానం 2020 ద్వారా ఉన్నత విద్యను పేద విద్యార్థులకు దూరం చేసింది అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించబోయే పిడిఎస్ యు అర్థ శతాబ్దోత్సవ సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు బొజ్జి శ్రీకాంత్, కొజ్జంకి జైపాల్, న్యాలట అశోక్, మల్లేపల్లి సురేష్, పంబాలి ప్రభాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం గురించి నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు సభ్యత నమోదు అనేది ప్రతి కుటుంబంలోనూ అందరికీ ఇప్పించాలన్నది ఏకైక లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు మోడీ చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటింటికి తెలియజేయాలని అన్నారు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మొహమ్మద్ రఫీ 'మ్యూజికల్ నైట్




**ముషీరాబాద్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :**

సుప్రసిద్ధ గాయకుడు మొహమ్మద్ రఫీ జన్మశతాబ్దిని(100వ పుట్టినరోజు) పురస్కరించుకుని మధు మ్యూజిక్ అకాడమీ 27వ వార్షికోత్సవ సంధర్భంగా మొహమ్మద్ రఫీ 'మ్యూజికల్ నైట్' ఆదివారం గాంధీ భవన్ ప్రకాశం హాల్ లో జరుపుకుంది. నగరంలోని సంగీత ప్రియులు ఈ వేడుకకు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మధు మ్యూజిక్ అకాడమీ స్థాపకులు ఎంఎల్.కాంతారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత గాయకులు మొహమ్మద్ రఫీ చిరస్మరణీయ పాటలను హృదయాన్ని తాకేలా పాడి, ప్రేక్షకులను అలరించారు. వేడుక సంతోషభరిత వాతావరణంతో నిండిపోగా, రఫీ అమరమైన పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. మధు మ్యూజిక్ అకాడమీ కో-ఆర్డినేటర్ సయద్ ఖైసర్ పాల్గొన్నారు.

# బెంగాల్ వారియర్స్‌పై జైపూర్ పింక్ పాంథర్స్ విజయం

**–జైపూర్ కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ అద్భుత ప్రదర్శన**




**ముషీరాబాద్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :**

కెప్టెన్, స్టార్ రైడర్ అర్జున్ దేశ్వాల్ 15 పాయింట్లతో అదరగొట్టడంతో ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్‌ను జైపూర్ పింక్ పాంథర్స్ జట్టు ఉత్కంఠ విజయంతో ఆరంభించింది. ఆదివారం రాత్రి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జైపూర్ 39–34తో బెంగాల్ వారియర్స్‌ను ఓడించింది. అర్జున్‌తో పాటు రైడర్ అభిజీత్ మాలిక్(7 పాయింట్లు) జైపూర్ విజయంలో కీలకంగా నిలిచాడు. బెంగాల్ జట్టులో నితిన్ ధాంకర్(13) సూపర్ టెన్ సాధించగా, మణిందర్ సింగ్(8), కెప్టెన్ ఫజెల్ అత్రాచలి(6) పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌లో జైపూర్ తన ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేసింది.

# ఘనంగా 1990-91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఘట్కేసర్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :**

ఘట్కేసర్ పట్టణ పరిధిలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల 1990–91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అన్నోజిగూడ లోని ఓ హెూటల్ లో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగిపోయారు, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి తమ ఉపాధ్యాయులు పోచిరెడ్డి, భద్రారెడ్డి, రమేష్, కృపానందం, లక్ష్మీనరసమ్మలను ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వదాలు తీసుకున్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ 33 ఏళ్ల క్రితం చదివినవారంతా ఇప్పుడు సమ్మేళనం నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పి.చంద్రశేఖర్, శ్రీనివాస్, ఇంతియాజ్ అహ్మద్, వై.భాష, ఎన్.బాలరాజ్, ఎల్.చంద్రశేఖర్, బి.బాల్ రాజ్, బి.మల్లేష్, జి.ప్రవీణ్ కుమార్, వై.రమేష్, డి.రవి, ఎస్.బుచ్చిరెడ్డి, బి.కృష్ణ కుమార్, పి.సురేష్ కుమార్, పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలి దసరా మేళా

**–హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆటోనగర్ లోని హరిణ వనస్థలి అనన్య ఏకో టూరిజం పార్కులో నిర్వహించిన "పద్మశాలి దసరా మేళా" కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గారిని సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. గీతా , నేత తదితర బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు. రాజ్యాధికారం సాధన ద్వారానే బడుగు వర్గాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, నిజాం సర్కార్ కు ఎదురొడ్డిన కొండా లక్ష్మణ్ బాపూజీ .. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ వాణిని, ప్రజల ఆకాంక్షలను మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ లాంటి ఢిల్లీ పెద్దలకు వివరించి ఒప్పించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు అని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా నాకు కూడా ఎంతో ఆత్మీయుడని, ఆయన తన రాజకీయ జీవితానికి ఆదర్శమని మధుయాష్కీ పేర్కొన్నారు. అంత గొప్ప వ్యక్తి.. ఎదుటివారి పట్ల చాలా మర్యాదగా, ఆప్యాయత మాట్లాడే వారన్నారు. టీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పుడు కనీసం గూడు కూడా లేదు అని.. తన ఇంటినే పార్టీ కార్యాలయంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన ఇంటిని ఇచ్చాడన్న అక్కసుతో.. అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆయన ఇంటిని కూల్చివేసిందని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే.. కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో ఆయన అంతిమయాత్ర నిర్వహించుకునేందుకు కూడా సరైన సహకారం అందించలేదన్నారు. కేవలం బలహీనవర్గాల చెందినవాడన్న కారణంతోటే.. ఆయన సమాధికి స్థలం కేటాయింపు, ఘాట్ ఏర్పాటు



చేయలేదని హవిమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసం నిలబడ్డ బలహీన వర్గాల ప్రజలకు ఇప్పటికీ సరైన న్యాయం దక్కటం లేదన్నారు. కేవలం అగ్రవర్ణాల వారికే వారు చనిపోతే ఎకరాల కొద్ది స్థలం ఇచ్చి గుర్తింపు ఇస్తున్నారని, బలహీన వర్గాల నేతలకు మాత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదిగేందుకు బలహీనవర్గాలలో ఐక్యమత్యం ముఖ్యమని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గుండు సుధారాణి మాజీ ఎమ్మెల్యే, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి , పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షుడు ఉన్న గణేష్ నేత దసరా మహిళా చైర్మన్ కౌకుట్ల రవితేజ సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, ప్రతినిధులు నారని రవీందర్, జిల్లా జగన్నాథం, దోర్నాల చంద్రమౌళి , చిట్టిప్రోలు శ్రీనివాస్, సంఘం రమేష్ చేరుపల్లి ప్రభాకర్, కొండ బత్తుల శ్రీనివాస్ , కర్నాటి శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మీకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటుంది

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



చైతన్యపూరి డివిజన్ పరిధిలోని సత్యనగర్ కాలనీ వారి వినతి మేరకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివాసం వుంటున్నాము అని తెలిపారు.అలాగే అన్ని రకాల అనుమతులు తీసుకోవడం జరిగింది అని తెలిపారు.మరియు మేము ప్రభుత్వనికి ప్రాఫర్టీ టాక్స్ లు,కరెంటు బిల్లులు లక్షలల్లో కట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఇప్పటికి కొన్ని ఇండ్ల మీద బ్యాంకు లోన్స్ కూడా కట్టడం జరుగుతుంది అని తెలిపారు.ప్రస్తుతం మా ఇండ్లు,అపార్ట్మెంట్లు ఎఫ్.టీ.ఎల్ మరియు బఫర్ జోన్స్ నందు ఉన్నాయని మీ యొక్క ఇండ్లు,అపార్ట్మెంట్లు కూల్చివేయడం జరుగుతుంది అని ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.కావున మీరే న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భారస పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని,ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని,నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని,నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసినీళ్లను త్రాగేవారని, రాను రాను మురికి కుపంగా మారిందని,నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని,మూసి బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని,అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు.ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని తెలిపారు.లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలు అడ్డుకుంటాం అని తెలియజేశారు.ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుధామని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి,ఉదయ్ గౌడ్,త్రివేది మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 27న మాలల ఆత్మ గౌరవ సభ

**- చేవెళ్ల అంబేద్కర్ భవన్ లో కరపత్రం విడుదల చేసిన మాల సంఘం నాయకులు**



**చేవెళ్ల అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):**

అక్టోబర్ 27న నాగర్ కర్నూల్ జరిగే హలో మాల ఛలో మాలల ఆత్మ గౌరవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని రిటైడ్ ఏసీపీ యాదయ్య, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మాల రవీందర్ తెలిపారు. ఆదివారం చేవెళ్ల అంబేద్కర్ భవన్ లో సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రంగంలో అధికంగా ఉద్యోగాలు, భూమి పంపిణీలో లబ్ధిపొందిన వారిలో, ప్రభుత్వ రుణాలలో, వివిధ స్కీమ్స్ లలో అత్యధికంగా లబ్ధి పొందిన వర్గం మాదిగలేనని, ఈ విషయం తెలిసి కూడ మాలల పై ద్వేషంతో ఏడ్వడం మంద కృష్ణ మాదిగకు తగదన్నారు. గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ పేరుతో అటు మాదిగలకు మోసం చేస్తూ, ఇటు మాలలపై విషం కక్కడమే పనిగా ఓ బానిసగా మనువాదులు సరసన ఉంటూ, మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడం తప్ప అయన సాధించింది ఏమి లేదన్నారు. కష్టపడి చదివి ఎదిగిన మాలల్లపై మంద కృష్ణ చేసిన వాక్యాలు వెనక్కు తీసుకొని మాలలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మంద కృష్ణ మాట్లాడిన తప్పుడి మాటలకూ బుద్ధిచెప్పడానికి, అదే విధంగా సుప్రీం కోర్ట్ ఎస్సి వర్గీకరణ తీర్పు వ్యతిరేకంగా ఈ నెల 27 వ తేదీన హలో మాల చలో నాగర్ కర్నూల్ జరిగే మాలల ఆత్మ గౌరవ సభకు చేవెళ్ల నియోజకవర్గం మాలలు వేలాదిగా తరలి వెళ్లాలని తెలిపారు. మాల లని మనువాదులు అని అనడం ఆయన అజ్ఞానికి వదిలేస్తున్నట్లు తెలిపారు. సభ ఇంచార్జిలుగా చేవెళ్ల మాచన్ పల్లి రామస్వామి, వికారాబాద్ బ్యాగరి రాజు, పరిగి వెంకటయ్య, యాదయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, షాబాద్ మండల అధ్యక్షులు కృష్ణ, మాల సంఘాల సభ్యులు విజయ్, మల్లేష్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
# మాజి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి





**-హామీలను అమలు చేసేంత వరకు రైతులకు,ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్20:**

నారాయణపేట జిల్లా మద్దూర్ అంబేద్కర్ చౌరస్తాలో రైతు నిరసన కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,ఎండి.సలీమ్,గోపాల్,మధుసూదన్ రెడ్డి,వీరారెడ్డి,బాసిరెడ్డి, బి అర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు.ఆదివారం రోజు విలేకరుల తో మాట్లాడుతూ రూ.2లక్షల రైతు రుణ మాఫీ ని పూర్తి స్థాయిలో చేయకుండా రైతులను నట్టేటా ముంచిందన్నారు. అదే విధంగా రైతు భరోసా కింద ఇస్తామన్న రూ. 7500 అమలు ఎక్కడ అని ప్రశ్నించారు.10 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందించకపోవడం దారుణం అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇచ్చిన హామీల్లో మహిళలకు రూ. 2500, ఆసరా పింఛన్ ల పెంపు,పేద ఆడపడుచుల పెళ్లిలకు ఇస్తామన్న తులం బంగారం అమలు చేయలేదు అన్నారు.మోస పూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా విస్మరించిందన్నారు.ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేంత వరకు రైతులు, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు.ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్టాక్ స్ప్లిట్‌కు బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ ఆమోదం

BLUE CLOUD SOFTECH
serving technology better

**ఘట్కేసర్, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్‌లోని బ్లూ క్లౌడ్ సాఫ్టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలలో అనుబంధమైన కంపెనీ, తన బోర్డు 2:1 స్టాక్ స్ ప్లిట్‌కు ఆమోదం తెలిపిందని కంపెనీ ప్రతినిధులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ స్ప్లిట్‌లో ప్రతి ఇక్విటీ షేర్(ప్రస్తుత ముఖ విలువ రూ.2 ఒక కొత్త ఇక్విటీ షేర్(ముఖ విలువ రూ.1)గా మారనున్నదని తెలిపారు. దీనికి సంబంధించి అవసరమైన నియంత్రణ, పరిపాలనా అనుమతులు అవసరం అన్నారు. తాజాగా, కంపెనీ నాలుగు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత ఉత్పత్తులను ప్రకటించినట్లు తెలిపారు. బ్లూహెల్త్ అప్లికేషన్, బ్లూరా, ఎడ్యూజెనీ, బయోస్టర్ ఇవి భారత మార్కెట్లో ప్రారంభం అయినట్లు తెలిపారు.

# హోటల్ గుడిసె దగ్ధమైనది

**-సహాయం అందించిన కాంగ్రెస్ నాయకుడు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 20:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో. ఎరుకలి సుధాకర్ కుటుంబ సభ్యులు హోటల్ పెట్టుకొని జీవనం కొనసాగించే వారు. అయితే అనుకోని రీతిగా హోటల్ గుడిసె దగ్ధమైందనది.ఇటీ విషయాని తెలుసుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఛత్తీస్గఢ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఎస్ఎ.సంపత్ కుమార్ కార్యకర్తలకు ఫోన్ చేసి చెప్పగా సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవలి మండల అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ కు తెలపగా మరుక్షణమే మండల ఆర్ ఐ,గ్రామపంచాయతీ సెక్రెటరీ నీ తోలుకొని పోయి అక్కడ ఎవరికైన ప్రాణహాని జరిగిందా తెలుసుకోవడం జరిగింది. కానీ అక్కడ ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలుసుకొని ఊపిరిపీల్చుకొనరు.ఫర్నిచర్ సామాగ్రి ఇతరత్రా వస్తువుల ఆస్తినష్టం జరిగిందని ఇరువురు సమక్షంలో పంచనామా చేయించి కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నం చేస్తామని బాధితులకు తెలియజేస్తూ తమ వంత ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇచ్చి వారికి భరోసా కల్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,వాల్మీకి నరసింహులు. కుమ్మరి తిరుపతి.పుల్లారెడ్డి మాజీ సర్పంచ్ సుంకన్న తో పాటు తదితరులు ఉన్నారు.

# సబ్బండ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తా



-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి పేద వ్యక్తికి చేరాలన్నదే తన ఆత్రుత -నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సబ్బండ ప్రజల అభ్యున్నతి కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నదే తన ఉద్దేశమని, ప్రతి వ్యక్తిని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలన్నదే తన లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు దేవ సహాయం , గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అధికారులు, బ్యాంక్ అధికారులతో ఈనెల 22వ తేదీన నాగర్ కర్నూల్ పట్టణంలో చేపట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అవగాహన సదస్సుపై నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక రకాల పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతీ యువకులకు చేరువ చేసే దిశగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీన నాగర్ కర్నూలు పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మరియు ఎం ఎస్ ఎం ఈ,వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొంటారని, ప్రభుత్వాలు అందించే పలు పథకాల కు సంబంధించిన రుణాల మంజూరి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు లాంటి విషయాలను వివరిస్తారని తెలియజేశారు.నాగర్ కర్నూల్ లో నిర్వహించే అవగాహన సదస్సు ఒక మోడల్ సదస్సుల ఉంటుందని ఎంపీ తెలిపారు.ప్రజలు తమకు అనుకూలమైన రుణాలను పొందడంతోపాటు అవసరమైన వారికి రుణాల మంజూరు తో పాటు బ్యాంకుల గ్యారెంటీని అందించేలా కార్యక్రమం ఉంటుందని ఎంపీ తెలిపారు.ముఖ్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని యువతి యువకులు వ్యాపారవేత్తలుగా మారే అవకాశాలను తెలియజేస్తారని సూచించారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని వివిధ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు ఈ అంశాలను తమ శాఖ పరిధిలోని అధికారులకు తెలియజేసి ఆయా శాఖల యందు తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరినీ అవగాహన సదస్సు కు హాజరయ్యేలా చూడాలని తెలియజేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల పథకాలు ప్రజలకు వివరించాలని అధికారులు, బ్యాంకు అధికారులకు ఎంపీసూచించారు. బ్యాంకులు అందించే రుణ సదుపాయం, సబ్సిడీ లాంటి అంశాలు నిరుద్యోగ యువతీ యువకులకు తెలుపాలని కోరారు.అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మరిన్ని ప్రాంతాల్లో కెనరా బ్యాంకు సేవలందించాలని అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ప్రతి వ్యక్తికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రుణాల గురించి తెలియాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.సిఎస్ఆర్ నిధులతో విద్య వైద్యానికి ఖర్చు చేసి మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతోనే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో మూత్రశాలలు అవసరమైనత్రాగునీరు ,విద్యుత్తు మౌలిక వసతుల ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్య వైద్యానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి వ్యక్తికి అందాలనే ఉద్దేశంతోనే నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు నాగర్ కర్నూల్ పట్టణంలో పెద్ద స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోష నియమని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్వయం ఉపాధి సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.జిల్లా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఈ నెల 22వ తేదీన జరగబోయే స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు విజయవంతం అయ్యేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.ప్రతి డిపార్ట్మెంట్ అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, ప్రయోజనాలు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ అవగాహన సదస్సుకు వివిధ బ్యాంకులు అందిస్తున్న రుణ సదుపాయం లాంటి విషయాలు తెలియజేసేలా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని, చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని యువతీ యువకులకు ఐటిఐ, డిప్లమా కోర్సుల తదనంతరం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిచే అవగాహన కలిగించే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిమాట్లాడుతూ... నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా అధికారులు చూడాలన్నారు.అన్ని వర్గాల యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియజేశారు.డిగ్రీ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి ఒక మైలురాయిగా ఈ అవగాహన సదస్సు నిలుస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. అందుకు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి యువకుడు పాల్గొనేలా అధికారులు చూడాలని సూచించారు.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమం నిరుద్యోగ యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయనీ, నవంబర్ చివరిలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఋణమేళ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జోనల్ అధికారి శ్రీనివాస్, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ అవార్డు ఎన్జీవో అధ్యక్షుడు వెంకట్, నాగర్ కర్నూల్ డి ఆర్ డి ఏ చిన్న ఓబులేసు, డీఈవో గోవిందరాజులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి నజీమ్ అలీ, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామ్ లాల్ , ,డి ఆర్ డి ఓ ,ఉమాదేవి, ఎల్ డి ఎం శ్రీనివాసులు, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ ,కాన్ఫిడరేషన్ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఎంటర్ప్రైజెస్ ప్రెసిడెంట్ నల్లబాబు, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల ఆర్ సి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కల్వకుర్తి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)

కల్వకుర్తి పట్టణంలోని ఎంబిఎస్ ఫంక్షన్ హాలులో ఆదివారం 1995-96 జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు . ఈ సందర్భంగా వారు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు . అనంతరం ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులు ఆనందంగా గడిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల కృష్ణయ్య, ఆంజనేయులు, యాదయ్యగౌడ్ విజయభాస్కర్,సుగుణమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు..

## సమత నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం

-డిఆర్డిఓ రిటైర్డ్ సైంటిస్టులు గుడిసె రాజేశ్వరరావు సాయిబాబు



కల్వకుర్తి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిరుపేద విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం సమత నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వాలని నిరుపేద విద్యార్థులకు మంచి సౌకర్యాలతో కంప్యూటర్ నెట్ సౌకర్యాలతో పాటు యువకులకు యువకుల పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను ఏర్పాటు చేశామని, మార్చాల గ్రామంలో మొట్ట మొదటిసారిగా సమతా నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మన కోసం కిషోర్ కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఓ రిటైర్డ్ సైంటిస్టు గుడిసె రాజేశ్వరరావు, ప్రజాశక్తి మాజీ ఎడిటర్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వినయ్ కుమార్, డిఆర్డిఓ మాజీ సైంటిస్ట్ సాయిబాబు,మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య,రిటైర్డ్ హెచ్ఎం రామకృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,సందీప్ కుమార్,టి లక్ష్మారెడ్డి,శ్రీశైలం యాదవ్,కంకల రామకృష్ణ, ఖాజా పాషా, ఆంజనేయులు అంజిరెడ్డి ,జమాలుద్దీన్, శ్రీశైలం ,రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 20:



అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం ఇటిక్యాల పి.ఎస్.వారు రాత్రికల సమయంలో ఎన్ హెచ్ 44 హైవే లో 20,10,2024 నాడుగస్తీనిర్వహిస్తుండగా అర్ధరాత్రి 1:గంటనుండి 3,గంటల మధ్య సమయంలో రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక ను కొడుతుండ మొదటి ట్రాక్టర్ కొండపేట గ్రామ శివారులోదొరికింది.రెండవ ట్రాక్టర్ ఎన్ హెచ్ 44 హైవే కర్నూలు వెళ్లే రోడ్డుపై హెచ్ పి పెట్రోల్ పంపు దగ్గర దొరికింది. ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని ఇటిక్యాల పిఎస్ కు తరలించి ఇసుక ట్రాక్టర్లు డ్రైవర్ల పై,ఓనర్లపై కేసు నమోదు చేయడం జరిగింది.ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలపడం జరిగింది.

# విద్యా మండలి చైర్మన్ ను సన్మానించిన ఉపాధ్యాయ సంఘం

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 20:**

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం దేవస్థానానికి వచ్చిన బాలకిష్టారెడ్డిని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏం. పర్వత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్కర్నూల్ జిల్లా వాసి అయిన చైర్మన్ బాలకిష్టారెడ్డి జిల్లాలో ఉన్నత విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించి పలు ఉన్నత విద్య కోర్సులు తీసుకువచ్చి గ్రామీణ యువతకు ఉన్నత విద్యను అందుబాటులోకి వచ్చే విధంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్. ఈశ్వర్,కార్యదర్శి కే. రమేష్ రావు,నాయకులు అనిల్ కుమార్,మురళి,కరుణాకర్ రెడ్డి,గుడిపల్లి నిరంజన్,ఆంజనేయులు,ఎమ్ ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ ను సన్మానించిన నాయకులు





**నాగర్ కర్నూల్ (టౌన్) ప్రజా జ్యోతి అక్టోబర్ 20:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చల్లా శ్రీనివాస్ గుప్తా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రానికి మొదటిసారిగా వచ్చేసిన సందర్భంగా ఎంపీ మల్లు రవి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ తీరును



**అందోలు, అక్టోబరు20( ప్రజాజ్యోతి):**

రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా సకాలంలో అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఆదివారం జోగిపేట పట్టణంలో నిర్వహించిన ధర్నా సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు బరోసా, పూర్తి స్థాయి రుణమాఫీ అందించే వరకు రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడుతామని, రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లపూడూ అండగా ఉంటుందని బిఆర్ఎస్ నేతలు ఉద్ఘాటించారు. వానాకాలం రైతు భరోసాను ప్రభుత్వం ఎగగొట్టాలని చూస్తుందని అన్నారు. వానాకాలానికి సంబందించిన రైతు భరోసా రైతులకు ఇంకా ప్రభుత్వం అందించకపోవడం సిగ్గుచేటని పంట కాలం పూర్తయినా రైతులకు పంట పెట్టుబడి కొరకు అందించే పెట్టుబడి సాయం రైతులకు అందించక పోవడం రైతాంగాన్ని మోసం చేయటమే అని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం.. చెబుతారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేస్తుందని ఎద్దేవా చేసారు. రైతు బందు రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని, రైతులకు పెట్టుబడి సాయం అందించడం విషయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేసినట్లుగా మాట్లాడడం రైతులను మోసం చేయడమే అన్నారు. ప్రభుత్వం చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేదిలేదు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేసారు. రైతులకు పూర్తి స్తాయి రుణమాఫీ జరగాలి. రైతు బరోసా ఇవ్వాలి. ఈ విషయంలో రైతులకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మాల మహానాడు సభ ను విజయవంతం చేయండి



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఈనెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించబడుతున్న మాల మహానాడు సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెవ్వ మాధవులు పిలుపునిచ్చారు. ఆదివారం తిమ్మాజీపేట మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులు పాల్గొని గోడ కరదీపికలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మేధావులు మాల సంఘాలు అదేవిధంగా మాల ఉద్యోగులు ఉద్యమకారులు రాజకీయ నాయకులు మాల బంధుమిత్రులకు సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి రాజేంద్ర పాల్ గౌతమ్ అంబేద్కర్ మనవడు రాజారత్న అంబేద్కర్ పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ పాల్గొంటున్నారని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాల మహానడు రాష్ట్ర కార్యదర్శి చింత సత్తయ్య మాజీ ఎంపీపీ ప్రవీణ్ కుమార్ మరికల్ చెన్నయ్య పోతిరెడ్డిపల్లి ప్రకాష్ శివ, భాస్కర్,మండల నాయకులు,మహేష్, బంగారి,రామకృష్ణ,రవి, శివ,మల్లేష్, లింగం, చందు,కృష్ణ, శేఖర్, రాములు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మగౌరవ సమ్మేళనం



**(ప్రజా జ్యోతి)వంగూర్ అక్టోబర్ 20**

ఈనెల 27న జరిగే మాలాల ఆత్మగౌరవ సమ్మేళనం భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం వంగూర్ అచ్చంపేట డివిజన్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యం లో వంగూరు మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ వంగూరు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ముద్దమొల్ల పాండు ఉపాధ్యక్షులు.శ్యామ్,అశోక్ ,విజేందర్ ప్రధాన కార్యదర్శి. సాల్వది సాయిబాబా గౌరవ సలహాదారులు నందు సల్వది అంతయ్యా, దొడ్డి విష్ణు , తిర్మలేష్ , జలంధర్ , జగన్ , మబ్బు.అంజయ్య వర్ష వెంకటయ్య శేఖర్ మబ్బు వెంకటయ్య ఈ కార్యక్రమంలో .అచ్చంపేట డివిజన్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి అధ్యక్షులు. శ్రీశైలం ప్రచార కార్యదర్శి కుంద అంజి, గౌరవ సలహాదారులు ఆనంద్ , కిన్నెర పాండు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**-ఎస్సై మాధవరెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి) :**

అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని ఎల్లికల్ చౌరస్తాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని విచారించగా సుద్ధకల్ గ్రామానికి చెందిన పూట్ట కృష్ణమూర్తిది అని తెలిసింది. ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇసుక రీచ్ల నుంచి ఇసుక తెచ్చేవారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ**




**మెదక్ (ప్రజాజ్యోతి )**

317 జీవో లో నష్టపోయిన ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత జిల్లాలకు పంపాలని ప్రభుత్వాన్ని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ కోరారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు సుంకరి కృష్ణ అధ్యక్షతన జరిగిన పి ఆర్ టి టి ఎస్ మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశంలో సుంకరి కృష్ణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలతో పాటు త్వరితగతిన పిఆర్సి ని ఇప్పించాలన్నారు.ట్రాన్స్ఫర్ కోరుకున్న ఉపాధ్యాయులను వారి సొంత స్కూల్ కు పంపించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ అంశం పైన కూడా దృష్టి పెట్టి పాత పెన్షన్. వర్దింప చేసేలా కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ మరియు రాష్ట్ర జిల్లా బాధ్యులు వెంకట్రామిరెడ్డి, దుర్గయ్య బసవరాజ్, దుర్గయ్య ఎల్ మల్లారెడ్డి, నాగులు మీరా, సత్యనారాయణ రెడ్డి, మహిళా విభాగం నాయకురాలు స్వరూప రాణి, శ్రీజ్యోతి , మహేష్ కుమార్, దీప అంజిబాబు, అమీరుద్దీన్, ఇమ్మడి సంతోష్ కుమార్ శిరిగె చంద్రశేఖర్, హరిబాబు, పంతులు రాజు, నరేందర్ రెడ్డి , సుభాశ్ రెడ్డి యాదవరెడ్డి, సిద్దీరాములు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం..ఆసుపత్రికి తరలింపు

**పాపన్నపేట,అక్టోబర్ 20(ప్రజాజ్యోతి)**



మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద ఆదివారం హరితా హెటల్ సమీపన తెలుపు రంగు చౌక్కా,దోతీ ధరించి ఉన్న సుమారు 65 ఏళ్ల వయస్సు ఉన్న ఓగుర్తు తెలియని వృద్ధుడు నిరసించి లేవలేని స్థితిలో పడి ఉన్నాడు.దీంతో అటుగా వెళ్లిన స్థానికులు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం అతడిని 108 వాహనంలో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు.ఆ వ్యక్తి సంబంధీకులు ఎవరైనా ఉంటే పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ చరవాణి నెంబర్ 87126 57920 కి సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిందే

**-ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క. రాములు ఎస్.వీరయ్య**

**-15 తీర్మానాలు విడుదల చేసిన సిపిఎం జిల్లా 3వ మహాసభలు**

**-జహీరాబాద్ పట్టణంలో జయప్రదంగా ముగిసిన మహాసభలు**




**జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్)**

అర్హులైన పేదలకు, దరఖాస్తు దారులకు ప్రజాపాలన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. రెండు రోజుల పాటు జహీరాబాద్ పట్టణంలో జరుగుతున్న మహాసభల్లో 15 రకాల తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ప్రవేశపెట్టింది. ఈ మహాసభల సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల కోసం ప్రజాపాలనలో లక్షలాదిమంది దరఖాస్తు తీసుకొని అమలు చేయకుండా వాటిని విస్మరించి, రకరకాల కారణాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ అందరికీ మాఫీ పూర్తిస్థాయిలో జరగ లేదన్నారు. గృహలక్ష్మీ పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ కూడా పూర్తిగా అమలు కాలేదని, రైతు భరోసా కూడా రైతుల్లో ఎలాంటి భరోసా నింపడం లేదన్నారు. పింఛన్ల కోసం ఇచ్చిన మాట ప్రకారంపెంచి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్ని పంటలకు మద్దతు ధరలను పెంచి కొను గోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం మూలంగా ప్రభుత్వంపై వ్యతి రేకత పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, బి. రాంచందర్, ఎ.మానిక్, జి.సాయిలు, ఎం. నర్సిములు, మహిపాల్, యాదగిరి, ప్రవీన్ కుమార్, విద్యాసాగర్, నాయిని. లలిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం







**-మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

**నారాయణఖేడ్, అక్టోబర్ 20, ప్రజా జ్యోతి:**

గత అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని మోసం చేసిందని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆదేశాల మేరకు ఖేడ్ బిఆర్ఎస్ నాయకులు రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా హామీలు ఇచ్చి ఇప్పుడు రైతులను ఇబ్బంది పెడుతుందని తెలిపారు, దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిందని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు రుణమాఫీ జరిగేదాకా విడిచిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు, అలాగే రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పడుతున్నారు అన్నారు, కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే ఇప్పుడు రాజీనామా ప్రజలలోకి వెళదామ అని సవాల్ విసిరారు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు కన్నీరు కార్చిన రాష్ట్రం బాగుపడ్డది చరిత్రలు లేదని అన్నారు. రైతులకు త్వరలో రైతు భరోసా మరియు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని తెలిపారు లేనిపక్షంలో రైతు ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ పరమేష్, వివిధ మండల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వదిలేది లేదు





**-ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదు**

**-రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది**

**-మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి )

ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే.. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తాలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ ఎస్ శ్రేణుల ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు పక్ష నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఎకరానికి 7, 500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని పేర్కొన్నరు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని అన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు.పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారు. కాంగ్రెస్ పార్టీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి. జగపతి, తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, సుంకయ్య,మాజీ కౌన్సిలర్లు చంద్రకళ, సలాం, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి,కిష్టయ్య, లక్ష్మి నారాయణ,కిషన్,గౌస్, శ్రీకాంత్,రవి, పాపయ్య, మోహన్,జగదీష్, కృష్ణ, అమీర్, నరేందర్ రెడ్డి, ఇస్మాయిల్,ఫాజిల్,సంజీవ రెడ్డి, సాప. సాయిలు, ప్రభు, లింగం,మధు, పవన్, రాములు, రంజిత్,కిరణ్, భువన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు





**-ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చెయ్యాల్సిందే**

**:తాజా మాజీ ఎంపీపీ జారా.మహిపాల్ రెడ్డి**

సిర్గాపూర్ అక్టోబర్ 20(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శివాజీ చౌవ్రస్థలో ఆదివారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిఆర్ఎస్ నాయకులు నిప్పంటించి దహనం చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ జారా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు ఇచ్చిన మాట తప్పినందుకు ఈ వర్షాకాలం రైతు బందును ఇస్తామని చెప్పి మేము అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తారీఖున 7500 రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి ఈరోజు ఈ వర్షాకాలం రైతు బంధు మొత్తానికే రైతుబంధు ఇవ్వట్లేదు అని చావు కబురు సల్లగా చెప్పినట్లు ఈరోజు మంత్రిగారి ప్రకటించడం సిగ్గుచేటు అని దీనికి నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మాజీ మంత్రి హరీష్ రావు పిలుపుమేరకు ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ప్రయాగ్ బాయ్ మాధవ్ రావ్ పాటిల్, సాయ గౌడ్ సర్పంచ్, విద్యా కమిటీ చైర్మన్ గంగారాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బలరాం, గ్రామ పెద్దలు దినేష్ పటేల్, దిగంబర్ పటేల్, భూపాల్ గౌడ్, వార్డ్ మెంబర్ బలరాం, సిహెచ్.రాములు, గైని.శంకర్, మహేందర్ గౌడ్, నల్లవాగు.మైపాల్ గౌండ, బి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసింది కాంగ్రెస్

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



పాపన్నపేట,అక్టోబర్ 20(ప్రజాజ్యోతి):

రైతుల పంటకు అందించే ఆర్థిక సహాయాన్ని రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మెదక్ మాజీ ఎమ్మెల్యే,భారాస జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద స్థానిక గులాబీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడారు.గత ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఆర్థిక సాయన్ని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసిందన్నారు.కాగా రైతులకు సకాలంలో రుణమాఫీ,రైతు భరోసా కల్పిస్తామని మోసపూరిత వ్యాఖ్యలు చేసి టి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల రుణమాఫీలో ఆంక్షలు,రైతు భరోసా సాయంలో విఫలమైందన్నారు.కర్షకులకు రూ.500 బోనస్ ఇవ్వాలని,చివరి ధాన్యం గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగులు చేయాలని డిమాండ్ చేశారు.అన్నదాతల పక్షాన నిరంతరం పోరాడతామని ధీమా వ్యక్తం చేసారు.ఇందులో భాగంగా నాయకులు కుమ్మరి జగన్నాథం,తాడేపు సోములు,బాలాగౌడ్,శ్రీనాథ్,బాబా గౌడ్,కొత్తూరి శ్రీనివాస్,బద్రీ మల్లేష్,వెంకట రాములు,సొంగ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ సీడ్స్ రణధీర్ తో అధిక దిగుబడులు



జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం రాయల్ సీడ్స్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు రాయల్ సీడ్స్ వారి రణధీర్ పత్తి రకం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రాయల్ సీడ్స్ యజమాన్యం భీమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మైకోటి మల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రాయల్ సీడ్స్ రణధీర్ పత్తి రకం పంటను విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో క్షేత్ర సాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు మల్లారెడ్డి రాయల్ సీడ్స్ వారి రణధీర్ పత్తి రకం పంట వేశారు మండలం లోని వివిధ గ్రామాల రైతులు సందర్శించారు. సుమారుగా 800 మంది ఇ పత్తి పంట క్షేత్ర పరిశీలనకు వచ్చారు. రైతు మాట్లాడుతు ఆ రకం పత్తి పంట వేయడం వలన మంచి దిగుబడి వస్తుంది అదే విధంగా పంట అధిక వర్షాలకు తట్టుకుని చీడ పీడలను తట్టుకుంటుందని చెప్పారు. పత్తి సాగు గురించి పలు సూచనలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ సీడ్స్ యాజమాన్యం భీమ్ రెడ్డి కంపెనీ ప్రతినిధులు రాజేష్ నరేష్ రవీందర్ రెడ్డి యాదయ్య రాయల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ మరియు డీలర్స్, సిబ్బంది, అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ITI కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన శాసనసభ్యులు సంజీవరెడ్డి



నారాయణఖేడ్, అక్టోబర్ 20, ప్రజా జ్యోతి:
తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు రెండున్నర ఎకరాల భూమిని ITI కళాశాల నిర్మాణం కోసం భూమిని ఆదివారం జుకాల్ శివారులో నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి మరియు ఆర్డీవో అశోక చక్రవర్తి పరిశీలించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ తాను గెలిచాక ఈ ప్రాంతం విద్య వ్యవస్థ కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నానని, తన కృషి వల్లే ఈ ప్రాంతానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయించాను గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఐటిఐ లో చాలా రకాల కోర్సులు అందుబాటులో ఉంటాయి ఈ కళాశాల వలన పెద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, మరియు ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్కూటీ నడిపి సందడి చేసిన పద్మక్క

-స్కూటర్స్ నడపడం అంటే చిన్నప్పటి నుంచి ఎంతో ఇష్టం
-మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి
-పట్టణంలోని హీరో ద్విచక్ర వాహన మేళా ప్రారంభం.



మెదక్ (ప్రజాజ్యోతి )
స్కూటర్స్ నడపడం అంటే చిన్నప్పటి నుంచి తనకు ఎంతో ఇష్టమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో న్యూ వాసు మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హీరో ద్విచక్ర వాహన మేళాను టెస్ట్ డ్రైవ్ ను ప్రారంభించారు. స్కూటీ నడిపి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివాళీ పండుగ సందర్భంగా ప్రతి బైక్ పై రూ. 10 వేలు తగ్గించిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బండ నరేందర్, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి,తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, కౌన్సిలర్లు జయరాజ్, సుంకయ్య, నాయకులు సాదిక్ అలీ, మధు, సాప. సాయిలు, మోహన్ రాథోడ్,శ్రీనివాస్, సాయ గౌడ్, బిక్షపతి రెడ్డి, ప్రభాకర్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన ఉపాధ్యాయులను సన్మానించిన

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ( రాజు పటేల్)



బషీరాబాద్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో రవీందర్ సింగ్ నివాసం నందు ఆదివారం రోజు నూతనంగా 2024 సంవత్సరంలో ఎంపికైన ఉపాధ్యాయులు రాజు, ఎల్లప్ప, సంజీవరెడ్డి, ప్రవీణ్ కుమార్, సురేష్, రమేష్, రాఘవేందర్ రెడ్డిలను మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాల ప్రకారంగా బషీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి (రాజు పటేల్). పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా శాలువ పూలమాలతో నూతన టీచర్లను సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంలో నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విజయం అనేది ఏముంది ఈ ప్రపంచానికి నిన్ను పరిచయం చేస్తుంది, కానీ ఒక్కసారి ఓడిపోయి చూడు ఈ ప్రపంచం ఏమిటో తెలుస్తుంది కష్టపడింది ఏమి రాదు మన కష్టం ఎప్పటికీ వృధా కాదు అని అన్నారు. మేము ఎన్ని రోజుల నుంచి ఎదురుచూసినటువంటి డీఎస్సీ 2024లో ఉపాధ్యాయులుగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మా విజయం వెనుక మా గురువులది మా తల్లిదండ్రులది ఎంతో ప్రోత్సాహం ఉందని అన్నారు.ఈ సన్మానాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుకి ఇక్కడికి వచ్చిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా బషీరాబాద్ మండలంలో ఎంపికైన ఉపాధ్యాయులకు ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామీణ స్థాయిలనుంచి వచ్చినటువంటి మీరు మట్టిలో మాణిక్యం కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైనందుకు మన మండలానికి మీ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు గ్రామీణ స్థాయిలో నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలకువారి పిల్లలను పంపిస్తారు వారికి చక్కటి బోధన అందించి మంచి ప్రయోజకులుగా చేయాలని అన్నారు. ముందు ముందు కూడా మీకు మంచి ప్రమోషన్లతో వెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునీందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,సునీల్ ప్రసాద్,రవీందర్ సింగ్,నర్సింలు,మహేష్,భారతి తన్వర్, అంజిలప్ప.భీమప్ప, శ్రీను, బుజ్జప్ప, కమలాకర్,వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కడుపు కొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం





-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఎగవేతను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం పరిగి నియోజకవర్గంలో పలు మండలాలలో బీఆర్ఎస్ పార్టీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ రైతుబంధుకు 15 వేల రూపాయిలు ఇస్తామని హామీ ఇచ్చి, వర్షకాల రైతు భరోసా ఎగ్గొట్టిన తీరుపై నిరసన తెలుపుతూ రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, జాక్ రవికుమార్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, నాయకులు యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల పెట్టుబడి సాయం ఎగ్గొడితే గుణపాఠం తప్పదు

- వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి




వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్20(ప్రజా జ్యోతి):
– రైతన్నల పెట్టుబడి సాయన్ని ఎగ్గొడితే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రం లో మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. ఈ నిరసన లో భాగంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేసిన ప్రకటనపై వారు మండిపడ్డారు. కరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని ప్లకార్డులు బ్యానర్లు ప్రదర్శిస్తూ, నినాదలు చేస్తూ నిరసన తెలిపారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము అధికారం లోకి రాగానే రూ.15,000 వేస్తామని ఆనాడు రేవంత్ రెడ్డి అన్న మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు రైతులు పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కమాల్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, దేవదాసు, విజయకుమార్, అశోక్, గోపి, శివకుమార్, ప్రభాకర్ ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# (VUDA) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో వికారాబాద్ జిల్లా





**- వికారాబాద్ అర్బన్ అథారిటీ ఏర్పాటుకు జి వో విడుదల**

**- సమగ్ర రోడ్డు నిర్మాణం లక్ష్యంగా జిల్లాలో అన్ని రోడ్డులు, రవాణా సౌకర్యం కల్పించుటకు %ఎఖణూ**

**- 3600 కోట్లతో రైల్వే లైన్ ప్రారంభం కానున్న పనులు**

**- 5 కోట్లతో పరిగి మున్సిపల్ భవనం, 20 కోట్లతో సిసి రోడ్డు లు అలాగే డ్రైయినేజీ పనులు**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్.టీ.రామ్మోహన్ రెడ్డి ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. వికారాబాద్ జిల్లా ను వికారాబాద్ అర్బన్ అథారిటీ ఏర్పాటుకు జి వో విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. సమగ్ర రోడ్డు నిర్మాణం లక్ష్యంగా జిల్లాలో అన్ని రోడ్డులు ఏర్పాటుకు అలాగే రవాణా సౌకర్యం కల్పించుటకు VUDA పనిచేస్తుందని, జిల్లాలో అన్ని మున్సిపల్ లలో ఔటర్ రింగ్ రోడ్డు లు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాం అని తెలిపారు. 3100 కోట్ల రూపాయల తో నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమం కొద్ది రోజుల క్రితం కేంద్ర మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చేయడం జరిగిందని తెలిపారు. వికారాబాద్ నుండి పరిగి మీదుగా వెళ్ళే విధంగా మక్తల్ వరకు రైల్వే లైన్ పనులకు గాను సర్వేకు ఆదేశించడం జరిగింది అని 3600 కోట్లతో రైల్వే లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 20 కోట్ల రూపాయల తో నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా బిటి రోడ్డులకు నిధులు మంజూరు చేయించానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.. ముఖ్యంగా పరిగి లఖ్నాపూర్ రోడ్డు ను 6 కోట్ల రూపాయలతో పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎస్టీ పంచాయతీలకు బిటి రోడ్లు మంజురు అయినవి అని త్వరలో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. పరిగి పట్టణంలో 5 కోట్లతో మున్సిపల్ భవనం మరియు 20 కోట్లతో సిసి రోడ్డు లు అలాగే డ్రైయినేజీ సమస్యలు తీరుస్తామని తెలిపారు. అదేవిధంగా 16 కోట్ల రూపాయలతో త్రాగునీటి వసతులు కనిపించడానికి అమృత పథకం కింద త్వరలో పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు వికారాబాద్ జిల్లాకు సాగునీరు అందించడం లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి అయినటువంటి భట్టి విక్రమార్క అసెంబ్లీలో త్వరలో పాలమూరు రంగారెడ్డికి సంబంధించిన కేపీ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని హామీ తీసుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు. త్రిపుల్ ఆర్ రోడ్డు ను పరిగి నియోజకవర్గం పరిధి నుండి పోయ్యేట్టు ముఖ్యమంత్రి ని ఒప్పించనని తెలిపారు. రుణమాఫీ అందరికీ కచ్చితంగా అమలు చేస్తాం అని వ్యవసాయ శాఖ మంత్రి వికారాబాద్ జిల్లా పర్యటనలో తెలిపారని గుర్తు చేశారు. త్వరలో రెండు లక్షల రూపాయల పైన ఉన్న రుణాలకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేస్తామని తెలిపారు పరిగి నియోజకవర్గంలో 265 కోట్లకు రుణమాఫీ జరిగిందని చరిత్రలో దేశంలో ఎవరూ కూడా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయలేదని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణలో చేసి చూపెట్టమని మిగతా నాలుగు లక్షల మందికి త్వరలో రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాల మాహనాడు అంబేద్కర్ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో

**-నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి సన్మానం**

**పరిగి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):**



పరిగి పట్టణ కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి. వెంకటయ్య, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యం ల ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన రాజేందర్ ఎస్ .ఎ సోషల్, ఎస్జీటి గా గోవర్ధన్, వెంకట్ దాస్ , నవీన్ కుమార్, రజిత ఉపాధ్యాయులుగా అలాగే ఎంబిబిఎస్ సీట్ సాధించిన నితీష్ లను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్ల మనకు ఉద్యోగాలు రావడం జరిగింది కాబట్టి ఉద్యోగాలు వచ్చినవారు మహనీయుల ఆశయ సాధన కోసం, బహుజనుల అభివృద్ధి కోసం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం పాటుపడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినటువంటి టైం ,టాలెంట్, ట్రెజరీ, సమాజానికి ఇవ్వాలని అదేవిధంగా మీరు కూడా విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు సర్వతో ముఖ అభివృద్ధి కోసం, అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. గ్రామాలలో విద్యకు, విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పరిగి మండలాధ్యక్షులు యాదయ్య, పూడూరు మండల అధ్యక్షులు ఎం శంకరయ్య, కుల్కచెర్ల మండల అధ్యక్షులు విజయకుమార్, దోమ మండల అధ్యక్షుడు రాజు, చౌడాపూర్ మండల అధ్యక్షులు రాము, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, పరిగి నియోజకవర్గ అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షులు నీరటి నర్సింలు, ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు, అంబేద్కర్ విజ్ఞాన వేదిక కార్యవర్గ సభ్యులు, దోమ వెంకటేష్ కానిస్టేబుల్, రమేష్ ముజాహిద్పూర్, హనుమప్ప, నాయకులు రాములు సయ్యద్పల్లి, పాలెపల్లి నర్సింలు, కోళ్ల యాదయ్య, మాల శ్రావణ్ కుమార్, మాటుగూడెం సురేష్, సుల్తాన్పూర్ స్వామి, అంజయ్య, ఉమ్మెంతల్ నరేష్, పులింగ వెంకటేష్, కుల్కచర్ల శ్రీను, మల్లేష్, రాజేందర్, నరేష్,ఎల్ శ్రీనివాస్, రాంచేందర్, యాదయ్య, వెంకటేష్, నరేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

**- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):**

నేడు 21వ తేదీ నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే ) దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే ) సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని కోరారు. పోలీస్ సంస్మరణ కార్యక్రమాలలో బాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదానం లాంటి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ



**కొడంగల్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేశ్ బాబు, డాక్టర్ నవాజ్, మధు ఆరోపించారు. ఆదివారం వారు విలేకరుల తో మాట్లాడుతూ రూ. 2లక్షల రైతు రుణ మాఫీ ని పూర్తి స్థాయిలో చేయకుండా రైతులను నట్టేటా ముంచిందన్నారు. అదే విధంగా రైతు భరోసా కింద ఇస్తామన్న రూ. 7500 అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. 10 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందించకపోవడం దారుణం అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇచ్చిన హామీల్లో మహిళలకు రూ. 2500, ఆసరా పింఛన్ ల పెంపు, పేద ఆడపడుచుల పెళ్లిలకు ఇస్తామన్న తులం బంగారం అమలు చేయలేదు అన్నారు. మోస పూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేంత వరకు రైతులు, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. సమావేశం లో పార్టీ నాయకులు హకీమ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.